ఆదివారం 23 నవంబర్ 2025 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి శ్రీసత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్ 7

మరో 11 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం 9

## సేవకు ప్రతిరూపం సత్యసాయి



2

- లోక కళ్యాణం కోసం నిరంతరం తపించారు
- జాతి నిర్మాణం కోసం పనిచేస్తున్న సత్యసాయి సెంట్రల్ ట్రస్టు
- బాబా శతజయంతి ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# సత్యసాయి సూత్రాలతో విశ్వశాంతి

- బాబా సిద్ధాంతాలకు భక్తులు అంబాసిడర్లుగా మారాలి
- సేవే పరమావధిగా సత్యసాయి బాబా ట్రస్ట్
- మూడు రాష్ట్రాల ప్రజలకు తాగునీరందిస్తున్న బాబా
- శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు



2

*భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నాను. మానవాళి సంక్షేమం కోసం భగవాన్ జీవితాంతం చేసిన సేవను రాష్ట్రపతి అత్యద్భుతంగా వివరించారు. సత్యం, శాంతి, ప్రేమ, మానవాళికి బాబా చేసిన సేవ, ఆయన బోధనలు మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. ప్రేమ, సుహృద్భావం, కరుణతో కూడిన ప్రపంచం కోసం ఆయన నిర్దేశించుకున్న గొప్ప లక్ష్యాన్ని మనం ముందుకు తీసుకెళదాం.*

*– సీఎం చంద్రబాబు నాయుడు*

## సత్యసాయి ట్రస్టు విద్యా సేవలు అద్భుతం

- ఉన్నత విలువలతో నడుస్తున్న ఎస్ఎస్ఎస్ఐహెచ్ఎల్
- యువ మేధావులను తీర్చిదిద్దుతున్నందుకు అభినందనలు
- ఉచితంగా ఉన్నత విద్య అందివ్వడం గొప్ప విషయం
- స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్



3

## సాయి సిద్ధాంతాన్ని ఉద్యమంలా తీసుకెళ్లాలి

3

- దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర
- బాబా విశిష్టమైన విద్యా విధానానికి విద్యార్థులే ప్రతిరూపాలు
- వసుధైక కుటుంబం అనేది శాశ్వత సిద్ధాంతం
- శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ స్నాతకోత్సవంలో చంద్రబాబు




## శ్రీసత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత.. విలువలతో కూడిన విద్య

- ధైర్యానికి, త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక రాయలసీమ
- లవ్ ఆల్, సర్వ్ ఆల్ అనే బాబా నినాదాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి
- స్నాతకోత్సవంలో మంత్రి లోకేష్



4

### అరటి మార్కెట్‌పై
## నిరంతర పర్యవేక్షణ



- రైల్వే వ్యాగన్ల ద్వారా ముంబై, కోల్‌కతా మార్కెట్లకు తరలించండి
- పత్తి రైతుల్ని ఆదుకోవాలని కేంద్రానికి లేఖ
- ధరల స్థిరీకరణ నిధి ద్వారా మొక్కజొన్న రైతును ఆదుకునేందుకు చర్యలు
- అరటి, పత్తి, మొక్కజొన్న పంటలపై సీఎం చంద్రబాబు ఆదేశాలు

5

# ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్


- మహిళలు స్వయంశక్తితో ఎదగాలన్నదే ఆకాంక్ష
- నాల్గోరోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి
- కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు పంపిణీ

8



### డిసెంబర్ నెలాఖరుకు..
## గుంతల రహితంగా రహదారులు

- తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- ఆర్ అండ్ బీ రహదారుల అభివృద్ధి పనులపై సీఎం టెలీ కాన్ఫరెన్స్
- పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని మంత్రి, స్పెషల్ సీఎస్‌లకు ఆదేశం
- పనులు చేపట్టని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ
- ఏడాదిలో రూ.2500 కోట్లతో 5471 కి.మీ రోడ్ల అభివృద్ధికి అనుమతులు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే



5

### వైద్యసేవల్లో
## ఇంత నిర్లక్ష్యమా

- వైద్యులు, సిబ్బంది తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- కాకినాడ, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రుల్లో ఘటనలపై స్పందించిన ముఖ్యమంత్రి
- విధుల్లో నిర్లక్ష్యం చూపిన వారిపై చర్యలకు ఆదేశం

4

### ఐదేళ్ల పాటు
## ఎక్కడ నిద్రపోయారు?

- కేడబ్ల్యూడీటీ-2 నియామకానికి కారణం మీరే కదా?
- మీ నిర్వాకంతో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీశారు
- విమర్శలు మాని ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- జగన్‌రెడ్డి లేఖపై మంత్రి నిమ్మల ధ్వజం



12

చైతన్యరథం

# సేవకు ప్రతిరూపం సత్యసాయి

- లోక కళ్యాణం కోసం నిరంతరం తపించారు
- జాతి నిర్మాణం కోసం పనిచేస్తున్న సత్యసాయి సెంట్రల్ ట్రస్టు
- సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము





పుట్టపర్తి (చైతన్యరథం): విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సత్యం, మంచి వ్యక్తిత్వం, శాంతి, ప్రేమను పాటించాలని సత్యసాయి బాబా నిరంతరం బోధించేవారని, లోక కళ్యాణం కోసం బాబా పని చేశారని కొనియాడారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోందని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరుగుతోన్న సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలకు శనివారం ఆమె హాజరయ్యారు. అంతకు ముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి బాబా మహా సమాధిని దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం తన మహాద్భాగ్యం అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని బాబా భావించేవారు. సమాజానికి సేవలందించిన మహానుభావుల్లో సత్యసాయి బాబా అగ్రభాగాన ఉన్నారు. చాలామంది సత్యసాయి భక్తులు దేశ, విదేశాల్లో ఉన్న పేద వారికి సేవలందిస్తోన్నారు. 1969 నుంచే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు. దీన్ని అందరూ పాటించాలి. బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన స్ఫూర్తితో పని చేస్తామని సంకల్పం తీసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు ఇచ్చారు. అంతకు ముందు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో కలిసి సత్యసాయిమహాసమాధిని రాష్ట్రపతి దర్శించుకున్నారు.

# సత్యసాయి సూత్రాలతో విశ్వశాంతి

- బాబా సిద్ధాంతాలకు భక్తులు అంబాసిడర్లుగా మారాలి
- సేవే పరమావధిగా సత్యసాయి బాబా ట్రస్ట్
- మూడు రాష్ట్రాల ప్రజలకు తాగునీరందించిన బాబా
- శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు





పుట్టపర్తి (చైతన్యరథం): లవ్ ఆల్..సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి... ఎవ్వరినీ నొప్పించకూడదు అనేది శ్రీసత్యసాయిబాబా సిద్ధాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేవి సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలని పేర్కొన్నారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచమంతా శాంతిగా ఉంటుందన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరుగుతోన్న సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి పాల్గొన్న సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు సత్యసాయి తాగునీటి సౌకర్యాన్ని కల్పించారన్నారు. సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చారు. ఇప్పటికే అదే స్ఫూర్తిని సత్యసాయి భక్తులు కొనసాగించడం నాకు సంతోషాన్నిస్తోంది. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారిని బాబా ట్రస్టు ఆదుకుంటోంది. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్ట్ అమలు చేసి చూపిస్తోంది. శాంతికి బ్రాండ్ అంబాసిడర్లుగా సత్యసాయి బాబా భక్తులు నిలుస్తారు. 7.50 లక్షల వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నారు...ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదు. నేడు సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఏవైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారు. ధనవంతులు... ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను సైతం ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయి. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలి. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.






# సత్యసాయి ట్రస్టు విద్యా సేవలు అద్భుతం

- ఉన్నత విలువలతో నడుస్తున్న ఎస్ఎస్ఎస్ఐహెచ్ఎల్
- యువ మేధావులను తీర్చిదిద్దుతున్నందుకు అభినందనలు
- బాబా సిద్ధాంతాలు.. సూత్రాలే నిజమైన విద్య
- ఉచితంగా ఉన్నత విద్య అందివ్వడం గొప్ప విషయం
- డ్రగ్స్ నివారణకు యువత పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి
- ఎస్ఎస్ఎస్ఐహెచ్ఎల్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్





పుట్టపర్తి (చైతన్యరథం): సత్యసాయి ట్రస్టు అందిస్తున్న విద్యా సేవలు అద్భుతంగా ఉన్నాయని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కొనియాడారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో శనివారం శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ (ఎస్ఎస్ఎస్ఐహెచ్ఎల్) 44వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అలాగే పట్టభద్రులైన వారికి ఉప రాష్ట్రపతి పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ...శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థను అద్భుతంగా తీర్చిదిద్దారని అభినందించారు. 2047 నాటికి భారత దేశం నెంబర్-1 స్థానంలో ఉంటుంది. పట్టభద్రులుగా పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు ఆ అభివృద్ధిలో భాగస్వాములు కాబోతున్నారు.

గత మూడు రోజుల్లో దేశంలోని అత్యున్నత స్థానంలో ఉన్న వారు సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొన్నారు. సత్యసాయి బాబా ఎంతటి శక్తిమంతులో చెప్పడానికి ఇదే నిదర్శనం. కలలో కూడా ఊహించనంతటి గొప్ప సమాజాన్ని రూపొందించగలరనే నమ్మకం ఇక్కడున్న విద్యార్థులను చూస్తే కలుగుతోంది. ఏ యూనివర్శిటీలో కన్పించినంతటి క్రమశిక్షణ, నిబద్ధత శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థలో కన్పిస్తున్నాయి. పట్టా పుచ్చుకున్న విద్యార్థులకు... యంగ్ మైండ్స్‌ను తయారు చేసిన ఈ సంస్థకు అభినందనలు. ఉచితంగా ఇంత పెద్ద ఎత్తున విద్యను అందివ్వడం గొప్ప విషయం. ఎంత మందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది ముఖ్యం కాదు... ఎంత మందిని మంచి పౌరులుగా తీర్చిద్దామనే కోణంలో ఈ సంస్థను నడపడం సంతోషాన్నిస్తోంది. సత్యసాయి బాబా సూత్రాలను దేశ విదేశాలకు తీసుకెళ్లడానికి ఇక్కడ చదువుకున్న విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు. మన కోసం మనం బతకడంతో పాటు... ఇతరుల గురించి బతకడమనేది ఉత్తమ విధానం. ఆధునిక విధానాలను పాటించాలి... సంప్రదాయాలను పాటించాలి. సత్యసాయి బాబా సిద్ధాంతాలు.. సూత్రాలే నిజమైన విద్య. ప్రపంచం చెప్పేది భారత దేశం వింటోందనేది పాత మాట... భారత దేశం చెప్పేది ప్రపంచం వింటోందనేది కొత్త మాట. దేశాన్ని ఈ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర కీలకమైనది. రీసెర్చ్ రంగానికి ఎక్కువ నిధులు వినియోగించాలి...అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. కోవిడ్ కు టీకాలను కనుగొన్నది మన భారత దేశమే. దీన్ని మన దేశంతో పాటు... వివిధ దేశాలకు ఉచితంగా ఇవ్వడమనేది నరేంద్ర మోదీ గొప్పతనం. కోవిడ్ టీకాలను 100కు పైగా దేశాలకు పంపిణీ చేశారు. అందుకు ఏకంగా ఒక దేశాధ్యక్షుడే మోదీ పాదాలకు నమస్కరించారు. భారత మాత శక్తిమంతమైనదే కాదు... దయగలిగినది కూడా. దయతో లేకుంటే... ఎంత శక్తి ఉన్నా నిరర్థకమే.

కొన్ని విదేశాల్లో కూడా టీకాలు తయారు చేశారు. కానీ వారు 7500 డాలర్లకు అమ్మాలని భావించారు. ప్రధాని మోదీ ఏనాడూ కోవిడ్ టీకాలను అమ్మాలని అనుకోలేదు. అందుకే ప్రధాని మోదీ ఇవాళ గ్లోబల్ లీడర్‌గా ఎదిగారు. డ్రగ్స్ ఇప్పుడు అతి పెద్ద సవాలుగా మారింది... నో టూ డ్రగ్స్ అనేది పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలి. రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేష్ చెప్పినప్పుడు విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చింది. దీని బట్టి విద్యార్థులు భవిష్యత్ లీడర్లుగా మారతారని ఆశిస్తున్నానని ఉప రాష్ట్రపతి అన్నారు.

# సాయి సిద్ధాంతాన్ని ఉద్యమంలా తీసుకెళ్లాలి

- దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర
- బాబా విశిష్టమైన విద్యా విధానానికి విద్యార్థులే ప్రతిరూపాలు
- వసుధైక కుటుంబం అనేది శాశ్వత సిద్ధాంతం
- శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ స్నాతకోత్సవంలో సీఎం చంద్రబాబు




పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీసత్యసాయి సిద్ధాంతాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు ఇచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో శనివారం శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ (ఎస్ఎస్ఎస్ఐహెచ్ఎల్) 44వ స్నాతకోత్సవం జరిగింది. ఈ స్నాతకోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...విలువల ఆధారిత, వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా ఉన్న ఎస్ఎస్ఎస్ఐహెచ్ఎల్ స్నాతకోత్సవానికి హాజరైనందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నానన్నారు. పట్టభద్రులైన గ్రాడ్యుయేట్లందరికీ అభినందనలు. భగవాన్ సత్యసాయి బాబా విశిష్టమైన విద్యా విధానానికి విద్యార్థులే ప్రతిరూపాలు. సత్యసాయి ఒక ఉద్దేశ్యంతో ఈ లోకానికి వచ్చారు. ఒక ఉద్దేశ్యం కోసమే జీవించారు. మన కోసం 'సాయి సిద్ధాంతాన్ని' ఇచ్చి వెళ్లారు. సత్యసాయి బాబా విద్యా విధానం ప్రకారం ఫస్ట్, సెకండ్, థర్డ్ లాంగ్వేజీలన్నీ సేవే. ఇప్పుడు పట్టభద్రులు అయిన వారంతా నిస్వార్థ సేవ, కరుణ, నిజాయితీ అనే విలువలను నిబద్ధతతో ఆచరించాలి. భారతదేశం వేల సంవత్సరాలుగా తన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రపంచంతో పంచుకుంటోంది. "వసుధైక కుటుంబం" అంటే "ప్రపంచమంతా ఒకే కుటుంబం" అనేది శాశ్వత సందేశం. ఇది మన సంస్కృతికి గుండెకాయ వంటిది. శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థ విద్యాభ్యాసంతో పాటు నీతి, విలువలను కూడా మిళితం చేస్తుంది. సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్ వంటి రంగాల్లో నైపుణ్యంతో పాటు, సామాజికంగా ఉపయోగపడే పరిశోధనలకు ఇక్కడ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థ యువ మేధావులను తీర్చిదిద్దింది. 21వ శతాబ్దం భారతదేశానిది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయి. 1990ల మధ్యలో సాంకేతిక పురోగతి అనేది ప్రారంభమైంది. ఇది హైదరాబాద్‌తో సహా అనేక నగరాలను ప్రపంచ ఐటీ హబ్‌లుగా మార్చింది. భారతదేశానికి అధిక జనాభా వల్ల ప్రయోజనాలు కలుగుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రూపంలో మనకు బలమైన నాయకత్వం ఉంది. ఈ అనుకూలతలన్నీ సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశం 10వ స్థానం నుంచి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. 2047 నాటికి మనం ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తాం. దీనిని సాధించడానికి మనం భవిష్యత్తు రంగాలు అయిన ఏఐ-డేటా సెంటర్లు, క్వాంటం, ఏరోస్పేస్, డ్రోన్, అంతరిక్షం, సెమీకండక్టర్, రక్షణ రంగాలల్లో పెట్టుబడులపై దృష్టి సారిస్తున్నాం. దేశంలో ఉన్న అన్ని ఫ్యూచర్ టెక్నాలజీలను ఏపీకి తెస్తున్నాం. సీఐఐ సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం... వీటిద్వారా 16 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. విశాఖలో డేటా సెంటర్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులను గూగుల్ పెట్టనుంది. వినూత్న ఆలోచనలకు ఆర్టీఐహెచ్ వేదిక. కొత్త ఆలోచనలతో వచ్చిన వారితో కంపెనీలు పెట్టించేలా చూస్తున్నాం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామ్లీ-వన్ ఏఐ టెక్నీషియన్ అనే సిద్ధాంతంతో పని చేస్తున్నాం. భారత దేశంలో తెలుగు వాళ్లు నెంబర్-1గా ఉండేలా పని చేస్తున్నాం. నైపుణ్యమున్న యువతదే అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర. విద్యార్థులు, యువతే దేశానికి సంరక్షకులు. సాయి సిద్ధాంతం అమలు చేస్తూనే, సాంకేతికత, ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా సంక్షేమానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయండి. బాబా ప్రపంచంలోని నలుమూలలా ఉన్న కోట్ల మందిని ప్రభావితం చేయగలిగారు. సాయి సిద్ధాంతాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి. సాయిబాబా స్ఫూర్తితో వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీని రూపొందించేలా కృషి చేయాలి. కోయంబత్తూరు గాంధీగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు పేరుంది. నిత్యం ప్రజలకు సేవ చేయాలని తపన పడుతూ ఉంటారు. పుట్టపర్తి అనేది బాబా పవిత్ర భూమి. ప్రస్తుతం సత్యసాయి జయంత్యుత్సవాలకు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతితో సహ రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారంతా వచ్చారు. సత్యసాయి బాబా గొప్పదనం ఇదని ముఖ్యమంత్రి వివరించారు. అంతకు ముందు పుట్టపర్తికి చేరుకున్న ఉప రాష్ట్రపతికి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు లోకేష్, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యకుమార్, సవిత, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు.



# వైద్యసేవల్లో ఇంత నిర్లక్ష్యమా

- వైద్యులు, సిబ్బంది తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- కాకినాడ, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రుల్లో ఘటనలపై స్పందించిన ముఖ్యమంత్రి
- విధుల్లో నిర్లక్ష్యం చూపిన వారిపై చర్యలకు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రెండు వరుస సంఘటనలు చోటుచేసుకోవడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో జరిగిన ఘటనలో తాళ్లరేవు మండలం గాడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి ప్రాణాలు కోల్పోయారు. మల్లేశ్వరికి పాంటాప్రోజోల్ అలెర్జీ ఉందని, హైపర్ టెన్షన్, డయాబెటిస్ కూడా ఉన్నాయని కేస్ షీట్లోనే నమోదు చేసినప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా ఈ నెల 20న మధ్యాహ్నం పీజీ విద్యార్థిని పాంటాప్ ఇంజెక్షన్ ఇచ్చారు. దీనివల్ల పేషెంట్‌కు వెంటనే ఫిట్స్ వచ్చాయి. అనంతరం కార్డియాక్ అరెస్ట్ తో రాత్రి 10 గంటల సమయంలో ఆమె మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణా లోపం కూడా కారణమని తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో 55 ఏళ్ల రోగికి ఈ ఏడాది అక్టోబర్‌తో గడువు ముగిసిన మందులను ఈ నెల 8న అక్కడ ఆస్పత్రి వర్గాలు ఇవ్వడంతో... వాటిని వాడిన రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు సంఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో మృతి చెందిన గర్భిణి కుటుంబానికి సాయం అందించాలని అధికారులకు సీఎం సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.



## శ్రీసత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత..

# విలువలతో కూడిన విద్య

- ధైర్యానికి, త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక రాయలసీమ
- పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో సత్యసాయి ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది
- లవ్ ఆల్, సర్వ్ ఆల్ అనే బాబా నినాదాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి
- శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ స్నాతకోత్సవంలో మంత్రి లోకేష్

పుట్టపర్తి (చైతన్యరథం): విలువలతో కూడిన విద్య శ్రీసత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కొనియాడారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో శనివారం శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ (ఎస్ఎస్ఎస్ఐహెచ్ఎల్) 44వ స్నాతకోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ప్రశాంతి నిలయం పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో పాటు గౌరవ అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడకు విచ్చేసిన అందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నానన్నారు. ప్రశాంతి నిలయం, రాయలసీమ పవిత్ర భూమిలో శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవ కార్యక్రమంలో మీ ముందు మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నాను. పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన సేవా కార్యక్రమాలు దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతాన్ని చేరాయి. దూర ప్రాంతాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి వైద్యసేవలు అందించడంతో పాటు లక్షలాది మందికి బాబా అనుగ్రహించిన దైవిక, ప్రేమ, ఆధ్యాత్మిక అనుభూతులు దేశం నలుమూలలా వ్యాపించాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### ధైర్యానికి, త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక రాయలసీమ

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరుకావడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నాం. అణుకువ, నిజాయతీ, ప్రజాసేవ పట్ల అంకితభావానికి ఆయన ప్రతిరూపం. ప్రజాసేవతో ప్రారంభమైన ఆయన ప్రయాణం.. ఉప రాష్ట్రపతి స్థాయి వరకు చేరడం ఇక్కడున్న ప్రతి గ్రాడ్యుయేట్‌కు ప్రేరణగా నిలుస్తుంది. రాయలసీమ అనేది ధైర్యం, నిరాండబరత, త్యాగానికి ప్రతీక. ఆధ్యాత్మిక కాంతి కలిగిన పవిత్ర భూమి. ఈ నేలలోనే ప్రపంచ ఆధ్యాత్మిక కిరణం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మించారు. బాబా దర్శనం, దృష్టి, కరుణ ఈ విశ్వవిద్యాలయానికే కాదు... ప్రపంచానికే మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి. ఈ పవిత్ర మట్టిలోనే ఆధ్యాత్మికత, నిరాడంబరత, త్యాగం నిండి ఉన్నాయి. అలాంటి నేలపై ఉన్న ఈ విశ్వవిద్యాలయం బాబా దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇదో ఆధునిక గురుకులం. ఇక్కడున్న విద్యార్థులు కేవలం అర్హతలతో కాదు.. వ్యక్తిత్వంతో ఉన్న పట్టభద్రులు, కేవలం ఆకాంక్షలతో కాదు.. దయతో ఉన్న నాయకులు, కేవలం నైపుణ్యంతో కాదు.. ప్రయోజనంతో పనిచేసే వృత్తిపరులు. ఇవే భారత భవిష్యత్ నాయకులకు కావాల్సిన లక్షణాలు. ఈ నేల నుంచే బాబా ప్రపంచం మెచ్చుకునే విద్యా నమూనాను నిర్మించారు. మేధస్సు, మనస్సు, ఆధ్యాత్మికత సమన్వయంతో కూడిన విద్యా విధానం. ఇది కేవలం కాలేజీ కాదు.. నాయకత్వాన్ని మలిచే పవిత్ర శిక్షణ స్థలంగా మంత్రి లోకేష్ అభివర్ణించారు.

### విలువలతో కూడిన విద్య

నేడు భారతదేశం కీలక మార్పు దిశగా ముందడుగు వేస్తోంది. వికసిత్ భారత్ లక్ష్యసాధనకు కేవలం మేధావులను కాకుండా.. స్థిరమైన, బలమైన, సేవాభావం కలిగిన వారిని తీర్చిదిద్దే విద్యాసంస్థలు అవసరం. శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ అలాంటి సంస్థల్లో ముందువరుసలో ఉంది. విలువతో కూడిన విద్య, మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, సంపూర్ణ వ్యక్తిత్వ అభివృద్ధి, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు, క్రమశిక్షణతో కూడిన



క్యాంపస్ జీవితం ఈ సంస్థ ప్రత్యేకతలు. జాతీయ విద్యా విధానం-2020తో ఈ సంస్థ పూర్తిగా అనుసంధానమై ఉంది. ఇది కేవలం విద్యా సంస్థ మాత్రమే కాదు.. దేశానికి ఒక నైతిక ప్రమాణంగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### లవ్ ఆల్, సర్వ్ ఆల్

ఇక్కడ ఉన్న అధ్యాపకులు, తల్లిదండ్రులు బాబా విజన్‌ను ముందుకు తీసుకెళ్లే జ్యోతులు. మీ అంకితభావం ఈ సంస్థ దివ్యతను కాపాడుతుంది. మీరు ఉపాధ్యాయులు మాత్రమే కాదు.. మార్గదర్శకులు. తల్లిదండ్రులు మొదటి గురువులు. ఈ విశ్వవిద్యాలయంపై మీరు ఉంచిన విశ్వాసం, బాబా విలువలపై మీ నమ్మకానికి ప్రతీక. ఈ రోజు మీరు కేవలం ఒక డిగ్రీతో ప్రపంచంలోకి అడుగుపెట్టడం లేదు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రేమ, దైవానుగ్రహం, రాయలసీమ ప్రాంత నిజాయతీ, ధైర్యం, మీ గురువుల నమ్మకం, భారతదేశ ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్తున్నారు. మీరు ఎక్కడికి వెళ్లినా బాబా ప్రవచించిన ౨ాశీజవ ాౌశ్రీశ్రీ.. ౨ావతీజవ ాౌశ్రీశ్రీ, నవశ్రీజూ జుజవతీ.. నబతీ చీవజవతీ.. (అందరినీ ప్రేమించండి, అందరికీ సేవ చేయండి.. ఎల్లప్పుడూ సాయం అందించండి, ఎవరినీ బాధపెట్టకండి) సూక్తులను జీవితంలో భాగం చేసుకోవాలి. మీరు ఎక్కడున్నా ఎప్పటికీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా, ప్రశాంతి నిలయానికి రాయబారులుగా నిలవాలి. ఈ పవిత్ర విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు. ముందుకు సాగండి.. ధైర్యంతో నడిపించండి, దయతో సేవ చేయండి, బలమైన భారతదేశాన్ని నిర్మించాలని, యువత రాజకీయాల్లో రావాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

అంతకుముందు శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ కాన్వకేషన్‌లో పాల్గొనేందుకు ప్రశాంతి నిలయానికి చేరుకున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్.. ముందుగా సాయి కుల్వంత్ మందిరంలోని భగవాన్ శ్రీసత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఆయనకు రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలికారు. వివిధ కోర్సుల్లో టాపర్లుగా నిలిచిన గ్రాడ్యుయేట్లకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గోల్డ్ మెడల్స్ అందించారు.

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ కె.చక్రవర్తి, వైస్ ఛాన్సలర్, బి.రాఘవేంద్ర ప్రసాద్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






చైతన్యరథం

# అరటి మార్కెట్‌పై నిరంతర పర్యవేక్షణ

- రైల్వే వ్యాగన్ల ద్వారా ముంబై, కోల్‌కతా మార్కెట్లకు తరలించండి
- పత్తి రైతుల్ని ఆదుకోవాలని కేంద్రానికి లేఖ
- ధరల స్థిరీకరణ నిధి ద్వారా మొక్కజొన్న రైతును ఆదుకునేందుకు చర్యలు
- అరటి, పత్తి, మొక్కజొన్న పంటలపై సీఎం చంద్రబాబు ఆదేశాలు

పుట్టపర్తి (చైతన్యరథం): రాయలసీమలో పండిన అరటిని ముంబై లాంటి మార్కెట్‌లకు తరలించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ముంబై, కోల్‌కతా లాంటి ప్రాంతాలకు తరలించి అక్కడి మార్కెట్లలో విక్రయించాలని సూచించారు. అరటి ధరలు, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులతో శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నుంచి ముఖ్యమంత్రి శనివారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై ప్రతీ రోజూ వ్యాపారులతో సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహారాష్ట్ర లాంటి ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లకు అరటి లోడుతో కూడిన రైల్వే వ్యాగన్లను పంపేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుతం రాయలసీమలో 40 వేల హెక్టార్లలో అరటి ఉత్పత్తి అవుతోందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. డిసెంబరు మొదటి వారం నుంచి అరటి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే అప్పటి వరకూ అరటి రైతులు నష్టపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలని ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమలో పండిన అరటిని రవాణా చేసేందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు వివరించారు. ఎప్పటికప్పుడు అరటిని రవాణా చేసేందుకు ఓ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఇక పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. మొక్క జొన్న మద్దతు ధర కంటే తక్కువ రేటు పలుతున్నందున వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని




పరిశీలించాలని సీఎం సూచించారు. ఈసారి 1.42 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగైందని 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 2.04 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్నను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయించేందుకు ప్రయోగాత్మకంగా కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు. అది సత్ఫలితాలు ఇస్తే మొక్క జొన్న కొనుగోళ్లకు సమస్య ఎదురైనప్పుడు దానిని ఆచరించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

### పత్తి కొనుగోళ్లపై కేంద్రానికి లేఖ

పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని కేంద్రానికి లేఖ రాసినట్లు సీఎం తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రతీ రోజూ తనిఖీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు రైతులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాగల రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాల్సిందిగా అధికారులకు సీఎం సూచించారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్లాట్ బుకింగ్ సమస్యను పరిష్కరించిందని అధికారులు వివరించారు. సమీపంలోని జిన్నింగ్ మిల్లులకే పత్తిని రవాణా చేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తేమ శాతం లాంటి సీసీఐ నిబంధనల కారణంగా పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# డిసెంబర్ నెలాఖరుకు.. గుంతల రహితంగా రహదారులు

- తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- ఆర్ అండ్ బీ రహదారుల అభివృద్ధి పనులపై సీఎం టెలీ కాన్ఫరెన్స్
- పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని మంత్రి, స్పెషల్ సీఎస్‌లకు ఆదేశం
- పనులు చేపట్టని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ
- ఏడాదిలో రూ.2500 కోట్లతో 5471 కి.మీ రోడ్ల అభివృద్ధికి అనుమతులు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రహదారులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో రాబోయే డిసెంబర్ చివరి నాటికి రాష్ట్రంలో రహదారులన్నింటినీ గుంతల రహితంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి పనుల స్థితిగతులపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా శనివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి - మరమ్మత్తుల పనుల తీరుపై ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని మంత్రిని, ప్రత్యేక ముఖ్య కార్యదర్శిని సీఎం ఆదేశించారు. అదే సమయంలో ఇప్పటికీ పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రహదారులు మరమ్మతు పనుల నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడవద్దని, అత్యుత్తమంగా ఉండేలా చూడాలన్నారు. రహదారుల అభివృద్ధిలో అత్యున్నత సాంకేతిక విధానాలను, వినూత్న మెటీరియల్ ను ఉపయోగించే విధానాలను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు.

### పట్టించుకోని గత ప్రభుత్వం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారులకున్న ప్రాధాన్యత గుర్తించి అందుకు తగిన విధంగా నిధులు కేటాయించింది. గత ఏడాది గుంతల రహిత రహదారులే లక్ష్యంగా మిషన్ పాత్‌హోల్ ఫ్రీ లో భాగంగా రూ.861 నిధులతో రాష్ట్రంలో రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దాం. అయితే గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కనీసం పునరుద్ధరణ పనులు కూడా చేపట్టకపోవడం, రహదారులపై పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల రహదారులు మరింత అధ్వాన్నంగా మారాయి.. అయినప్పటికీ ఈ ఏడాది రహదారుల నిర్వహణ, మెరుగుదల కోసం రూ.2500 కోట్లతో పనులు చేపట్టేందుకు ఇప్పటికే పరిపాలన అనుమతులు ఇచ్చాం. ఇందులో భాగంగా రూ. 400 కోట్ల నాబార్డ్ నిధులతో 1250 కి.మీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం 191 పనులు మంజూరు చేశాం. ఈ పనులన్నింటికీ ఇప్పటికే టెండర్లు పిలిచి గుత్తేదారులకు అప్పగించాం. ఇవి కాకుండా రూ. 600 కోట్లు మూలధన వ్యయం కింద 227 పనులు మంజూరు చేశాం. వీటితో పాటు 1450 కిలోమీటర్ల మేర రహదారులు అభివృద్ధి చేయడానికి కాంట్రాక్టర్లను గుర్తించి పనులు అప్పగించాం. మరో 2,104 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధి కోసం 274 పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చాం. ఇందుకోసం రూ.1000 కోట్లతో ఆయా పనులకు టెండర్లు పిలిచాం. డిసెంబర్ నెల మొదటి వారంలో ఈ పనులన్నింటినీ కాంట్రాక్టర్లను గుర్తించి పనులు మొదలు పెట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఇవి కాకుండా వివిధ కారణాలతో కాంట్రాక్టర్లకు అప్పగించి రద్దయిన.. రూ.277 కోట్లతో 607 కి.మీ రహదారుల నిర్వహణ, అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశాం. రాబోయే 2 , 3 రోజుల్లో ఈ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయడంతో పాటు టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. ఇవి కాకుండా మరో రూ.233 కోట్ల రూపాయలతో రహదారులు అభివృద్ధి చేస్తాం, ఇందుకు ఇప్పటికే ఆర్థిక శాఖ నుంచి అనుమతులు వచ్చాయని సీఎం చెప్పారు.

### ఏడాదిలో రూ.2500 కోట్లు

ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా కేవలం ఒక్క ఏడాది వ్యవధిలో రూ. 2500 కోట్లతో 5471 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధికి పరిపాలన అనుమతులు ఇచ్చిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కుతోంది. ఇప్పటి వరకు అసలే వర్షాకాలం, ఆపై వరుస తుపానుల కారణంగా వరుసగా వర్షాలు కురుస్తున్న క్రమంలో ఈ పనులు ప్రారంభం కాలేదు. వచ్చేవారంలో ఈ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి డిసెంబర్ నెలాఖరు నాటికి రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి, మరమ్మత్తు పనులు పూర్తి చేస్తాం. ఇవి కాకుండా 9101 కిలోమీటర్ల రహదారుల అత్యవసర మరమ్మత్తుల కోసం రూ.500 కోట్లతో ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపిస్తాం. మొంథా తుపాను వల్ల దెబ్బతిన్న దాదాపు 4794 కిలోమీటర్లు రహదారుల మరమ్మత్తుల కోసం ఈ నిధులను వినియోగిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

గత ప్రభుత్వం 2 సంవత్సరాల పాటు కాంట్రాక్టర్లు చేసిన పనులకు నిధులు విడుదల చేయకుండా నిలిపివేసింది. దీంతో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి సుమారుగా రూ.4000 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఈ బిల్లులను, గత సంవత్సరం చేసిన పనులకు సంబంధించిన సీఆర్ఐఎఫ్, ఎన్డీబీ నిధులతో చేపట్టిన బిల్లులను దశలవారీగా చెల్లింపులు జరిపాం. ఇప్పటి వరకు సుమారుగా రూ.1900 కోట్ల రూపాయల బిల్లులను గుత్తేదారులకు చెల్లించాం. ప్రతి నెల కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లింపు చేసే విధంగా ఆర్థిక శాఖ అనుమతితో ప్రణాళికలు చేపట్టాం.

కాంట్రాక్టర్లలో ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు కాంట్రాక్టర్లతో ఇప్పటికే పలుమార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. అదే విధంగా ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో ఇటీవల పుట్టపర్తి, విశాఖపట్నంలోనూ, ఎప్పటికప్పుడూ విజయవాడ లోనూ మంత్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమావేశాలు నిర్వహిస్తూ పనుల పురోగతిని సమీక్షిస్తున్నారు. ప్రజలకు మెరుగైన రహదారుల కల్పించడంలో ఇప్పటికే ప్రారంభించిన పనులన్నీ డిసెంబర్ నెలాఖరు నాటికి ఎట్టి పరిస్థితిల్లోనూ పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# అభివృద్ధి దిశలో విప్లవాత్మక మలుపు

**- కొత్త లేబర్ కోడ్స్‌పై సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): కొత్త లేబర్ కోడ్స్.. భారత అభివృద్ధి దిశలో విప్లవాత్మక మలుపుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలుస్తాయని చెప్పారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. వీటితో ఉద్యోగుల భద్రత మరింత బలోపేతమవుతుందని, న్యాయమైన వేతనాల హామీ ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల గౌరవం, హక్కులకు ప్రాధాన్యత లభిస్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపంలోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు.

## పదవులకే వన్నె తెచ్చిన ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు

**- మంత్రి లోకేష్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారి మంగళగిరిలో పసుపు జెండా ఎగురవేసిన ప్రజానాయకుడు డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళు లర్పించారు. అన్న ఎన్టీఆర్ మంత్రివర్గంలో వివిధ శాఖలు సమర్థవంతంగా నిర్వహించి పదవులకే వన్నె తేవడమేగాక మంగళగిరికి అభివృద్ధిని పరిచయం చేశారని కొనియాడారు.





## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు పుట్టపర్తిలో సాదర స్వాగతం

పుట్టపర్తి(చైతన్యరథం): ప్రశాంతి నిలయంలో జరిగే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి వచ్చిన సీఎం చంద్రబాబు, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు శనివారం విమానాశ్రయంలో పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, ఘనంగా స్వాగతం పలికారు.



## పుట్టపర్తిలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఘనస్వాగతం

పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి పుట్టపర్తి విమానాశ్రయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.



















# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి
# శ్రీసత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి శనివారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా శతజయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ద్రౌపది ముర్ముకు సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి నారా లోకేష్ ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయానికి చేరుకుని సాయి కుల్వంత్ మందిరంలో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆదివాసీ మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం 'శ్రీ సత్యసాయి ఆదివాసీ మహిళా స్వాస్థ్య స్వశక్తీకరణ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా "శ్రీ సత్యసాయి యూనివర్సల్ టార్చ్ ఫర్ పీస్" జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండ్యా, తదితరులు పాల్గొన్నారు.






## పుట్టపర్తిలో ఉప రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఘనస్వాగతం

పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీసత్యసాయి విశ్వవిద్యాలయం 44వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు పుట్టపర్తి చేరుకున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు శనివారం విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనగాని సత్య ప్రసాద్, సవిత సహ ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రశాంతి నిలయానికి చేరుకున్న ఉప రాష్ట్రపతి సాయి కుల్వంత్ మందిరంలోని భగవాన్ శ్రీ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతితో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు.











## భువనమ్మకు యువగళం టీం సభ్యుల అభినందనలు

కుప్పం పర్యటనలో నాలుగోరోజు శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని యువగళం టీం సభ్యులు కలిశారు. ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025, గోల్డెన్ పీకాక్ అవార్డులు అందుకున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీం సభ్యులతో కలిసి భువనేశ్వరి కేక్ కట్ చేశారు.



# ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్

- మహిళలు స్వయం శక్తితో ఎదగాలన్నదే ఆకాంక్ష
- నాల్గోరోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి
- కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు పంపిణీ



కుప్పం(చైతన్యరథం): మానవసేవే మాధవసేవ అని ఎన్టీఆర్ నమ్మారని, దాన్నే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆచరిస్తోందని నారా భువనేశ్వరి అన్నారు. ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అంది సున్నామని చెప్పారు. మహిళలు స్వశక్తితో ఎదిగి సత్తా చాటాలని సూచించారు. 4వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. కుప్పంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వయం ఉపాధికి చేయూత కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొని 48 కుట్టు మిషన్లు, 30 తోపుడు బండ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ సమాజసేవకే అంకితం. ట్రస్ట్ ద్వారా నాలుగు బ్లడ్ బ్యాంకులు నిర్వహిస్తున్నాం. 5 లక్షల రక్తదాన కేంద్రాల ద్వారా 9 లక్షల మందికి సురక్షితమైన రక్తదానం చేస్తున్నాం. తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా నిలబడుతున్నాం. ఎన్టీఆర్ సంజీవని క్లినిక్ ద్వారా 2 లక్షల మందికి పైగా ఉచిత వైద్య సేవలు అందించాం. మొబైల్ క్లినిక్స్ ద్వారా గ్రామీణ ప్రాంత వాసులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాము. 2,114 మంది చిన్నారులకు విద్య అంది స్తున్నాం. విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల కోసం రూ.మూడున్నర కోట్లు ఖర్చు చేశాం. కుప్పంలోని స్త్రీ శక్తి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా 7,775 మహిళలకు టైలరింగ్, జూట్ బ్యాగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎన్టీఆర్ సుజల పథకం కింద మూడు క్లస్టర్లు నడుస్తు న్నాయి. న్యూట్రిఫుల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాం. సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి. మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలని అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. మహిళల ఆర్థిక ప్రగతిలో భాగంగానే స్వయం ఉపాధిలో శిక్షణ అందిస్తున్నామని వివరించారు.

### పాలారు నదిలో బోటు షికారు

కుప్పం పరిధిలోని కనక నాంచారమ్మ ఆలయాన్ని భువనేశ్వరి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి ప్రభు త్వం రూ.8 కోట్లు విడుదల చేయగా ఆలయానికి రాకపోకలు సాగించేందుకు అవసరమైన కట్ట నిర్మాణానికి తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాలారు నదిలో బోటు షికారు చేశారు.

### మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కుప్పం మండలం నాయనూరు గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించడం కోసం చంద్రబాబు ఎలీప్ సంస్థను కుప్పానికి తీసుకొచ్చారు. ఇందులో శిక్షణ తీసుకున్న మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎది గారు. అలాగే ఈ నాయనూరు గ్రామంలో 126 మందికి ప్రతి నెలా పింఛను అందుతోంది. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద రూ.3.20 కోట్ల వ్యయంతో 128 గృహాలు నిర్మించారు. గ్రామ భివృద్ధి కోసం 150 మీటర్లు రహదారులు వేశారు. తల్లికి వంద నం కింద 191 మందికి లబ్ధి చేకూరింది. అన్నదాత సుఖీ భవ కింద 630 మంది రైతులకు రెండు విడతల్లో నిధులు మంజూరు చేశారని వివరించారు.

### సూపర్ సిక్స్..సూపర్ హిట్

రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమం అందించాలనే ఉద్దేశంతో చంద్రబాబు గారు మొన్నటి ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలను ఇచ్చారు. అధికారంలోకి రాగానే వాటిని విజయవంతంగా అమలు చేశారు. గత ఐదేళ్ల పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది. గత ప్రభుత్వంలో గంజాయిని ప్రోత్సహించడంతో శాంతిభద్రతలు కరువయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయిపై ఉక్కు పాదం మోపింది. మహిళల రక్షణపై ప్రత్యేక చర్యలు తీసు కుం టోంది. గత పాలకుల అరాచకాలు భరించలేక పారిశ్రామికవేత్తలు పారిపోయారు. నేడు చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. అలాగే అడిడాస్ వంటి కంపెనీ కుప్పం నియోజకవర్గానికి రాబోతోంది. కుప్పానికి కృష్ణ జలాలు తీసుకురావడంతో సాగు, తాగు నీటి కష్టాలు తీరాయని పేర్కొన్నారు.

### పరిశ్రమల రాకతో యువతకు ఉద్యోగాలు

దాసే గౌనూరు గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి మహిళలతో ముఖాముఖిలో మాట్లాడుతూ ఇక్కడ 427 మందికి పింఛన్లు అందుతున్నాయి. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ ద్వారా రూ. కోటీ 70 లక్షల వ్యయంతో 96 గృహాలు నిర్మించారు. గ్రామాభి వృద్ధికి, రహదారుల నిర్మాణానికి రూ.2.26 కోట్లు విడుదల చేశారు. అర్హులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కింద ఆర్థిక సాయం అందుతోంది. గోకుల షెడ్ల నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయి.

రాష్ట్రంలో నిరుద్యోగం ఉండకూడదని చంద్రబాబు కష్టపడుతున్నారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో భారీ ఎత్తున ఎంవోయూలు కుదుర్చుకున్నారు. ఆనాడు చంద్రబాబు గారు ఐటీ అంటే ఎంతోమంది నవ్వారు. కానీ ఆయన కృషితో హైదరాబాద్ ఎలా ఉందో చూస్తున్నాం. లోకేష్ యువగళం యాత్రలో టీడీపీ కార్యకర్తలు అండగా నిలిచి ముందుకు నడిపిం చారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.






# అరటి సాగులో ఉత్తమ విధానాలు పాటించాలి

- రైతులకు అవగాహన కల్పించాలి
- ఉద్యాన శాఖ డైరెక్టర్ ఆదేశం
- మార్కెటింగ్‌పై కంపెనీలతో సమావేశం





అమరావతి(చైతన్యరథం): అరటి పంటకు మార్కెటింగ్‌పై ఉద్యాన శాఖ డైరెక్టర్ శనివారం కంపెనీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా S.K. Banana, INI, Nova, Sandriya Wegrow, Bhandhan, కంపెనీ ప్రతి నిధులు, ఉద్యాన శాఖ అధికా రులు పాల్గొన్నారు. అరటిలో నాణ్యత ఉన్న పంట రూ.7.50 నుంచి రూ.8.00 రైతుల నుంచి తీసుకోవడం జరుగుతుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. నాణ్యత లేని అరటి పంటకు లోకల్ ట్రేడర్స్ తక్కువ ధరకు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల ఉద్యాన అధికారులకు ఆదేశా లిస్తూ ప్రతి ఒక్క రైతు ఫ్రూట్ కేర్ యాక్టివిటీ అవలం బించినట్లయితే నాణ్యత పెరిగి మార్కెట్లో మంచి ధర రావడానికి అవకాశం ఉన్నదని ఉద్యాన శాఖ డైరెక్టర్ తెలిపారు. నాణ్యత పెరిగితే దూర ప్రాంతాలకు ఎక్కువసరకును మార్కెట్ చేసుకోవ డానికి అవకాశమున్నదని, లోకల్ మార్కెట్ ధర కూడా పెరగ డానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మనకు ఏప్రిల్‌లో వేసిన పంటకు మన వాతావరణంలో చిల్లింగ్ ఎఫెక్ట్ ఉండదు. మహారాష్ట్రలో ఈ ఇబ్బంది ఉంది. అక్కడ నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది. దీనివల్ల మన రైతుకు డిసెంబరు 15 నుంచి మంచి ధర వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు. ఇందుకోసం పండ్ల నాణ్యత కోసం ప్రతి రైతు ధర అంటే అన్ని రకాలైన మంచి వ్యవసాయ పద్ధతులు అవలంబించేలా చూడా లని ఆదేశాలిచ్చారు.

కనుక ప్రతి రైతు కేంద్ర (ఆర్ఎస్‌కే) సిబ్బంది క్షేత్రస్థాయిలో అరటి పండ్ల నాణ్యత గురించి అవలంబిం చవలసిన పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఫ్రూట్ కేర్ యాక్టివి టీస్ చేసిన అరటి పంటకు ప్రపంచ మార్కెట్లో మంచి ధర పలకడం వల్ల లోకల్ మార్కెట్ కూడా కచ్చితంగా పెరిగే అవకా శం ఉంది. అందువల్ల జిల్లాలలో ఉద్యాన అధికారులు రైతులను ఈ పద్ధతులను ఖచ్చితంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## శ్రీకనక నాంచారమ్మ ఆలయంలో భువనమ్మ పూజలు

కుప్పం పర్యటనలో నాలుగోరోజు శనివారం పట్టణ పరిధిలోని శ్రీకనక నాంచారమ్మ ఆలయాన్ని నారా భువనేశ్వరి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాలారు నదిలో బోటు షికారు చేశారు.



## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన భువనేశ్వరి

కుప్పం పర్యటనలో నాలుగోరోజు శనివారం కుప్పం మండలం నాయనూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నారా భువనేశ్వరి ఆవిష్కరించారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో నిలిచే ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని భువనేశ్వరి అన్నారు.



## అందరికీ అండగా ఉంటాం

4వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా శనివారం నారా భువనేశ్వరి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై తరలి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు.





# ఆందోళన వద్దు.. అండగా ఉంటాం

- ప్రజలకు మంత్రి లోకేష్ భరోసా
- పుట్టపర్తిలో మంత్రి ప్రజాదర్బార్
- వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరణ

పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీ సత్యసాయి యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమం అనంతరం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టపర్తిలోని తన క్యాంప్ సైట్‌లో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన లోకేష్.. వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని, కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.















కుప్పంలో ఛాయ్ రాస్తా షాపును నారా భువనేశ్వరి శనివారం ప్రారంభించారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ఇదొక చక్కటి అవకాశమని భువనేశ్వరి అన్నారు.

## మరో 11 కార్పొరేషన్లకు ఛైర్మన్లకు నియామకం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మరో 11 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

**1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి**

| కార్పోరేషన్ | పేరు | పార్లమెంట్ | అసెంబ్లీ నియోజకవర్గం |
|---|---|---|---|
| 1. ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ | కల్యాణం శివ శ్రీనివాసరావు | నర్సరావుపేట | |
| 2. ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ ఛైల్డ్ లేబర్ | వేటుకూరి ఏవీఎస్ సత్యనారాయణ రాజు | | |
| 3. ఏపీ అఫీషియల్ లాంగ్వేజ్ కమిషన్ | విక్రమ్ | | |
| 4. ఉర్దూ అకాడమీ | మౌలానా షిబిలీ | విజయవాడ | |
| 5. ఏపీ ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ | యాతగిరి రాంప్రసాద్ | కడప | |
| 6. పల్నాడు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ(PAUDA) | చిరుమాముల మధుబాబు | నర్సరావుపేట | మాచర్ల |
| 7. ఏపీ స్టేట్ రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ సొసైటీ | కొండ శంకర్ రెడ్డి | శ్రీకాకుళం | ఇచ్ఛాపురం |
| 8. పీ కుర్ని/కరికాలభక్తుల వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ | మిన్నప్ప | కర్నూలు | ఎమ్మిగనూరు |
| 9. ఏపీ స్టేట్ షేక్/షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ సొసైటీ | ముక్తియార్ | కడప | ప్రొద్దుటూరు |
| 10. ఆంధ్రప్రదేశ్ భట్రాజ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ | సరికొండ వెంకటేశ్వరరాజు | నర్సరావుపేట | సత్తెనపల్లి |
| 11. ఏపీ స్టేట్ పెరిక (పెరిక బలిజ, పురగిరి క్షత్రియ) వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ సొసైటీ | వనపర్తి వీరభద్రరావు | కాకినాడ | ప్రత్తిపాడు |



కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న స్త్రీ శక్తి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను శనివారం నారా భువనేశ్వరి సందర్శించారు. టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ అందుతున్న తీరుపై మహిళలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.







# భూములిచ్చిన ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం

- ఆరు నెలల్లోగా సమస్యలు పరిష్కరిస్తాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- జనవరి నుంచి 25 గ్రామాల్లో మౌలిక వసతులు
- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



అమరావతి(చైతన్యరథం): రాయపూడిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశానికి కేం ద్ర మంత్రి పెమ్మసాని, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీయే అధికారులు హాజరయ్యారు. అంశాల వారీగా ఒక్కొక్క సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజధానిలో ప్రతి రైతుకు న్యాయం చేస్తాం. ఆరు నెలల్లో అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. ప్రతి రోజూ ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి. ఇంకా కేవలం 719 ఎకరాలకు మాత్రమే ప్లాట్లు కేటాయించాల్సి ఉంది. స్వార్థం కోసం ఒకరిద్దరు చెప్పే మాటలను ఎవరూ నమ్మవద్దని పేర్కొ న్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల పోరాటాలు, త్యాగాలు ఎవరూ మరిచిపోలేదు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఇంకా కేవలం 700 ఎకరాలకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయి. జరీబు, మెట్ట భూము లకు సంబంధించి క్షేత్ర స్థాయిలో వెరిఫై చేసిన తర్వాత పరిష్క రిస్తాం. గ్రామ కంతాలకు సంబంధించి 370 మంది రైతులకు ఇబ్బంది ఉంది. లంక భూముల విషయం గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు పెండింగ్‌లో ఉంది. లంక భూముల్లో ఎలాంటి అభివృద్ధి చేయడా నికి వీలు లేదు. అసైన్డ్ భూముల అంశం కేబినెట్ సబ్ కమిటీ పరిధిలో ఉంది. 90 రోజుల్లోగా ఈ సమస్య ను పరిష్కరిస్తాం. జనవరి నుంచి 25 గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ప్రారంభిస్తామని తెలిపారు.

## త్వరితగతిన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

రాజధానిని 16వ నంబర్ జాతీయ రహదారికి అనుసం ధానం చేయడంలో కీలకమైన సీడ్ యాక్సిస్ రోడ్డులో కొండవీటి వాగు, గుంటూరు చానెల్, బకింగ్ హాం కెనాల్స్‌పై నిర్మిస్తున్న బ్రిడ్జిలను మంత్రి నారాయణ పరిశీలించారు. గతంలో పెనుమా క, ఉండవల్లిలో ల్యాండ్ పూలింగ్‌కు కొంత భూమి ఇవ్వక పోవడంతో రోడ్డు పనులు నిలిచిపోయాయి. రోడ్డు పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించారు విజయ వాడ నుంచి రాజధానికి కరకట్ట మీదుగా వెళ్లే అవసరం లేకుండా త్వరితగతిన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు పూర్తి చేయా లని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొండవీటి వాగు ఎత్తిపోతల వద్ద జరుగుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు.

# రప్పా రప్పా ఉన్మాదం.. న్యాయ వ్యవస్థ అపహాస్యం!

నాంపల్లి సీబీఐ కోర్టులో వాయిదాకు హాజరవుతూ జగన్‌రెడ్డి చేసిన ప్రదర్శన న్యాయ వ్యవస్థను అపహాస్యం చేసేలా ఉంది. 'రప్పారప్పా' గుంపుల హడావుడి ఒక్క రోజులో పెరిగిన పువ్వు కాదు. "వాడెవడువీడెవడు.. జగనన్నకు అడ్డు ఎవడు" "చంపే స్తాం, నరికేస్తాం" అంటూ చేసిన బెదిరింపు నినాదాలు..హడావుడి వారి ఉన్మాదక్రీడకు నిదర్శనం. తెలంగాణలో లేని పార్టీ కోసం ఇంత మంది జనం ఎక్కడి నుంచి వచ్చారు? నిజంగా తెలంగాణ ప్రజల ప్రేమ జలపాతం అకస్మాత్తుగా వైసీపీపై పారిందా? లేక ఐదేళ్లు ఏపీలో అధికారంలో ఉన్నప్పుడు డంపుల్లో పోగుపడిన 'బూంబూం లిక్కర్' డబ్బులే ఈ పెయిడ్ దండయాత్రకు మంట పెట్టాయా? ఇక్కడ లేని పార్టీ కోసం ర్యాలీలా? వారు వేసిన పోస్టర్లూ, నినాదాలూ చూస్తే అది రాజకీయ పార్టీ కార్యక్రమం కాదని, ఒక సినిమా కోసం సెట్ వేసిట్లుందని ఎవరైనా సులభంగా గ్రహించ గలరు. '2029లో తెలంగాణ కూడా నరికేస్తాం' అన్న సింబాలిక్ డైలాగులతో వారు ఇస్తున్న సందేశం ఏమిటి? ఇది ప్రజా శక్తి కాదు.. అద్దెకి తెచ్చిన గుంపు చేసే షో మాత్రమే అని తెలంగాణ ప్రజలే అంటున్నారు. ఇంకా విచిత్రమేమిటంటే.. కోర్టుకు హాజరుకావాల్సిన రోజు, హాజరు తప్పించు కోవడమే లక్ష్యంగా తాడేపల్లి–గన్నవరం–బేగంపేట్–నాంపల్లి–లోటస్ పాండ్ –బేగంపేట్– బెంగళూరు అంటూ ముం దుగానే ప్రకటించిన పర్యటన షెడ్యూల్. ఒకవైపు డిశ్చార్జ్ పిటిషన్లతో కేసుల నుంచి తప్పించుకోవడానికి ఏళ్ల తరబడి వాయిదాలు అడుగుతూ మరో వైపురోడ్లపై 'మా నాయకుడికి అడ్డు ఎవడూ ఉండలేడు' అంటూ నినాదాలు వేయించడం.. ఇది న్యాయవ్యవస్థకు సవాలా? ప్రభుత్వం మారితే కేసులు పోతాయన్న నమ్మకంతో 'జై కొడితే నేరాలు కరిగిపోతాయి అన్న భ్రమా?

ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ (పీఎంఎల్ఏ) కేసుల్లో నేరస్థుడి ని కాదని నిరూపించుకోవాల్సింది ఎక్కడ..ఎవరి ముందు? న్యాయ వ్యవస్థను అపహాస్యం చేసేలా కేసుల్లో వాయిదాకు హాజర వుతూ అల్లరి మూకలతో రోడ్డు మీద మా పవర్ చూపిస్తామంటూ చేస్తున్న నినాదాలు దేనికి సంకేతం. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులూ వీరి వాలకాన్ని చూసి అసహనం చెందారంటే ఆశ్చర్యం కలగక మాన దు. ఇది రాజకీయ ర్యాలీ కాదు.. అనుమతి లేదు.. తెలంగాణలో లేని పార్టీ కోసం పెయిడ్ గుంపుతో ప్రదర్శన చేయాల్సిన అవస రమేమిటి? నిజంగా తెలంగాణ నుంచి వచ్చిన వారైతే.. ఏపీ నుంచి వైసీపీ నాయకులు హైదరాబాద్ చేరుకుని ఆయనను ఆహ్వానించాల్సిన అవసరం ఏమిటి? ఇటువంటి ప్రదర్శనలతో న్యాయవ్యవస్థను, కోర్టులను, న్యాయమూర్తులను బెదిరించగలరా? న్యాయ నిర్ణయాలను ప్రభావితం చేయాలన్న దురుద్దేశమా?

మనదేశంలో రిచెస్ట్ పొలిటీషియన్ ఎవరంటే జగన్‌రెడ్డి. పేరే వినిపిస్తుంది. ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన చూపించిన ఆస్తులు ఇందుకు ఉదాహరణ. కానీ అంతకంటే ఎన్నో వేల రెట్లు.. లక్షల కోట్లలో ఆస్తుల విలువ ఉంటుందన్న బహిరంగ రహస్యమే. హైద రాబాద్, తాడేపల్లి, బెంగళూరు.. ఎక్కడికి వెళ్లినా సువిశాలమైన ప్యాలెస్‌లు కోకొల్లలు. ఇక ఆయన పర్యటనలు, ఎక్కడికైనా వెళ్లాలంటే ప్రత్యేక విమానంలోనే వెళతారు. హైదరాబాద్ నాంపల్లి కోర్టులో అవినీతి కేసుల విచారణకు హాజరవడానికి ఆయన ప్రత్యేకంగా లగ్జరీ ఛార్టెడ్ ఫ్లయిట్ బుక్ చేసుకున్నారు. జగన్‌రెడ్డి బుక్ చేసుకున్న ప్రత్యేక విమానం అద్దె అక్షరాలా గంటకు ఎని మిది లక్షలు. బెంగళూరు నుంచి ఖాళీగా బయలుదేరిన ఈ ప్రత్యేక విమానం.. గన్నవరం ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. అక్కడ జగన్‌ను ఎక్కించుకుని హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి వచ్చింది. కోర్టు విచారణ పూర్తి చేసుకున్న తర్వాత లోటస్ పాండ్ లో ఉంటున్న తల్లి విజయమ్మతో మాట్లాడిన అనంతరం మళ్లీ బేగంపేట ఎయిర్‌పోర్టులో నిలిచి ఉన్న స్పెషల్ ఫ్లయిట్ లోనే బెంగ ళూరు వెళ్లారు. ఈ విమానం పార్కింగ్ చేసి ఉంచిన సమయంలో కూడా గంటకు 8 లక్షల చెల్లించాలి. అంటే 12 గంటల కోసం ఫ్లయిట్ బుక్ చేసుకుంటే.. మొత్తం కోటీ ఇరవై లక్షలు అద్దె రూపంలో చెల్లించాలి. నెలకు రూ.50 వేలు సంపాదించే వ్యక్తికి ఏడాదికి రూ.6 లక్షలు వస్తాయి. అతని ఆదాయం కోటీ ఇరవై లక్షలు కావాలంటే 20 సంవత్సరాలు పని చేయాలి. అంటే ఒక మిడిల్ క్లాస్ పర్సన్ సగం జీవితంలో సంపాదించే మొత్తాన్ని జగన్ సగం రోజు విమానం అద్దె కోసం ఖర్చు చేస్తున్నారన్న మాట. తెలంగాణలో లేని పార్టీ కోసం జనం ఎక్కడి నుంచి వస్తారు? బలప్రదర్శన కోసం రప్పించారా? పదే పదే కోర్టు హాజరు మిన హాయింపు నుంచి తప్పించుకోవడానికేనా ఈ నాటకాలు?

**- సాయి కల్యాణ్, అనలిస్ట్**

# మహిళల ఆర్థిక స్వావలంబనకు రుణాలు, యూనిట్లు

- పారిశ్రామికవేత్తలు కావాలన్నదే సీఎం లక్ష్యం
- రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి
- కొండపిలో డ్వాక్రా మహిళలకు మెగా రుణమేళా
- పాల్గొన్న మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



కొండపి(చైతన్యరథం): మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా కొండపిలో డీఆర్‌డీఏ వెలుగు ఆధ్వ ర్యంలో మహిళలకు మెగా రుణమేళా యూనిట్లు పంపిణీ కార్య క్రమంలో మంత్రి స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామ చర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపి, జరుగుమల్లి, మర్రిపూడి మండలాలకు చెందిన మహిళలకు రూ.24.15 కోట్ల రూపాయల విలువైన చెక్కులు, రుణ యూనిట్లు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. డ్వాక్రా మహిళలకు రుణాలు, స్వయం ఉపాధి కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. జిల్లాలో డ్వాక్రా మహిళల సొమ్ము దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాల న్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం శిక్షణా కార్యక్రమాలు, రుణాలు, సంక్షేమ పథకాలు అందిస్తోంది. ఎస్సి కార్పోరేషన్ ద్వారా సబ్సిడికి మహిళలకు ఈ ఆటోలు ఇచ్చాం. మహిళల కోసం దీపం, స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి సూపర్‌సిక్స్ అన్ని హామీలు అమలు చేస్తున్నాం. రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వివరించారు.

### పాడి రైతులకు పశుదాణా, మందుల పంపిణీ

రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ అన్నారు. శనివారం కొండపి మండలం ముప్పవరంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య ఆరోగ్య శిబిరంలో మంత్రి స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాడి రైతులకు పశుదాణా, మందులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లాలోని అన్ని మండలాల్లో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. పశువుల కోసం 90 శాతం సబ్సిడీతో మినీ గోకులాలు నిర్మించాం, పశువుల హాస్టళ్లు ఏర్పాటు చేయాలన్నదే సీఎం చంద్రబాబు ఉద్దేశం. దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పాడి రైతులకు సబ్సిడీకి దాణా, పశుగ్రాసం, మినరల్  మిక్చర్ ఇస్తున్నాం, పాడి రైతులకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారానికే స్వామిత్వ

- రాష్ట్రంలో 5846 గ్రామాల్లో కార్యక్రమం
- అమలులో ప్రకాశం జిల్లా 4వ స్థానం
- భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు తావుండదు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

కొండపి(చైతన్యరథం): స్వామిత్వ సర్వేతో గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం  సింగరాయకొండ మండలం మూలగుంట పాడు గ్రామంలో ఏర్పాటుచేసిన స్వమిత్వ ప్రత్యేక గ్రామ సభలో మంత్రితో పాటు మారిటైం  బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారా యణ, మాల కార్పోరేషన్  చైర్మన్ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీ సర్వే చేసి  గ్రామాల్లో నెలకొని ఉన్న  సమస్యలను తగ్గించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో 5846 గ్రామాల్లో స్వామిత్వ కార్యక్రమం చేపట్టగా,  ఇప్పటికీ 4440 గ్రామాల్లో  పూర్తి చేయడం  జరిగిం దన్నారు. ఈ కార్యక్రమం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉండటం జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. సింగరాయకొండ మండలంలో 5 గ్రామాల్లో  ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నా రు. ఈ రీ సర్వే వల్ల గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. స్వామిత్వ సర్వే ద్వారా రెవెన్యూ సిబ్బంది తయారు చేసే రికార్డు శాశ్వతమైనదని, భవిష్యత్తు కాలంలో ఎలాంటి భూవివాదాలకు తావుండదని అన్నారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ స్థిరాస్తి వివాదాలను పరిష్కరించి హక్కులను స్పష్టం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు మూలగుంటపాడు గ్రామంలో 108 సర్వే నెంబర్ విషయంలో నెలకొన్న సమస్యకు ఈ పథకంలో భాగంగా ప్రభు త్వం శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు.



యజమాను లకు భూములపై స్పష్టమైన హక్కులను కల్పించామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలంటే స్థిరాస్తికి సంబంధిం చిన వివరాలు సమగ్రంగా ఉండాలని, ఈ దిశగానే ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. భూ ఆక్రమణలు తొలగించి యజమానులకు పూర్తిస్థాయి హక్కు లు కల్పించడానికి ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.

# కృష్ణా జలాలపై జగన్‌రెడ్డి మొసలికన్నీరు

- ప్రజల దృష్టి మరల్చడానికే కొత్త నాటకం
- రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం చేశారు?
- మీ లేఖలో ఒక్క నిజమైనా ఉందా?
- పొలిట్‌బ్యూరో సభ్యుడు కాల్వ శ్రీనివాసులు

మంగళగిరి(చైతన్యరథం): కృష్ణా జలాల పంపిణీపై జగన్‌రెడ్డి తీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాల్వ శ్రీనివాసులు అన్నారు. జగన్‌రెడ్డి సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో ఒక్కటంటే ఒక్క నిజం కూడా లేదన్నారు. మీ అసమర్థతకు కూటమి ప్రభుత్వానికి ఆపాదిస్తున్నారు. 2014-19 మధ్య మీ పాలనలో రాష్ట్ర ప్రయోజనాల కోసం, సీమ హక్కుల కోసం ఏం చేశారని ప్రశ్నించారు. వివాదాలకు సంబం ధించి ట్రిబ్యునల్-2 ముందు వాదనలు వినిపించడంలో కూటమి ప్రభు త్వం విఫలమైందని జగన్‌రెడ్డి అంటున్నారు. 2014-19 మధ్య మీ పాలనలో బలమైన సీనియర్ న్యాయవాదులతో బృందం ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు.ఏకే గోయల్ అఫిడవిట్ ఎవరి కాలంలో దాఖలైంది. మీరు దానిని ఉదహరిస్తూ నిందలు వేస్తున్నారు. కానీ అఫిడవిట్ 2023-24లో మీ ప్రభుత్వమే దాఖలు చేసింది. కానీ 2024 మే వరకు అధికారంలో ఉన్న మీరు బలమైన వాదనలు వినిపించలేదు. కూటమి ప్రభుత్వంలో బలమైన వాదనలు వినిపించబట్టే రాష్ట్ర హక్కులు నిలబడ్డాయి.  రాష్ట్ర విభజన సమయంలో అంటే



2014లో అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు విభజన చట్టం ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీల నీటిని కేటాయిస్తే.. అందు లో మన రాష్ట్ర వాటాగా 512 టీఎంసీలను రాబట్టారు. తెలం గాణకు 299 టీఎంసీలు మాత్రమే కేటాయించారు.. ఆనాడు ఆ రకంగా చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడారు. కృష్ణా నదిలో మిగులు జలాలు కోరబోమని వైఎస్ ప్రభుత్వం 2005లో బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు లేఖ ఇచ్చి రాయలసీమకు ద్రోహం చేసింది. 2014 -19 మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన నీటి ప్రాజెక్టులకు 12 000 కోట్లు కేటాయించగా.. 2019 24 మధ్య జగన్ హయాంలో కేవలం 2000 కోట్లు కేటాయించారు. తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు విద్యుత్ బిల్లులు కూడా చెల్లించని అసమర్థ పాలన మీది అని మండిపడ్డారు. 1996 ఆల్మట్టి ఎత్తు పెంపునకు కర్నాటక ప్రయత్నిస్తే చంద్రబాబు అభ్యంతరం తెలిపా రు. అందువల్లే 1997లో దాని ఎత్తును 519.6 మీటర్లకే పరిమి తం చేశారని తెలిపారు. కేసుల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కొత్త నాటకం ఆడుతున్నారని వ్యాఖ్యానించారు.

# ఐదేళ్ల పాటు ఎక్కడ నిద్రపోయారు?

- కేడబ్ల్యూడీటీ-2 నియామకానికి కారణం మీరే కదా?
- మీ నిర్వాకంతో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీశారు
- విమర్శలు మాని ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- జగన్‌రెడ్డి లేఖపై మంత్రి నిమ్మల ధ్వజం

పాలకొల్లు(చైతన్యరథం): కృష్ణానది జల వివాదాలకు సంబం ధించి ట్రిబ్యునల్-2 ముందు వాదనలు వినిపించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని జగన్‌రెడ్డి సీఎం చంద్రబాబుకు రాసిన లేఖపై జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా స్పందించారు. పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లులో శనివారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో జల వనరులకు సంబంధించి జగన్ వైఖరిని తూర్పారబట్టారు. దెయ్యాలు వేదాలు వల్లించడం, దొంగే దొంగ దొంగ అన్న చందంగా రాష్ట్ర ప్రయో జనాలను తను దెబ్బ కొట్టి కూటమి ప్రభుత్వంపై బురద చల్లడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్లపాటు అధికారమిస్తే.. అప్పుడు ఎక్కడ నిద్రపోయారు.. జల వనరులపై మీరు ఇప్పుడు ప్రదర్శిస్తు న్న కపట ప్రేమ అప్పుడు ఏమైపోయింది అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అతి కీలకమైన నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది మీరు కదా? రాష్ట్ర జీవనాడి 'పోలవరం'తో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్ర నీటిపారుదల ప్రాజెక్టులన్నిటిని నిర్వీర్యం చేసి పడుకోపెట్టేసింది మీరు కాదా? అంటూ నిలదీశారు. మీ తిరోగమన పాలన, అసమర్థ అవినీతి విధానాల వల్ల రాష్ట్ర జలవనరులు అధోగతి పాలవడం వాస్తవం కాదా అని ప్రశ్నించా రు. సదరు ప్రాజెక్టులన్ని పాతికేళ్లు వెనక్కి వెళ్లిపోవడానికి కారకులు మీరేనని ధ్వజమెత్తారు. జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృ త్వంలోని కృష్ణానది జల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ (ఖజెఱ)-2 వేయడానికి, దాని అంకురార్పణకు మీ చేతకా నితనం కాదా అని నిలదీశారు. 2020లో అధికారంలో ఉన్నది మీరు, తెలంగాణకు కేసీఆర్. అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలు తుంగలో తొక్కి మన రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా మాట్లాడుతుంటే మీరు ఎపెక్స్ కౌన్సిల్లో నిద్రపోయారా అంటూ నిలదీశారు. అప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి వాదనల మేరకు కృష్ణా జలాల పంపిణీ పునర్విభజన చట్టం.. దశాబ్దాల తరబడి ఉన్న ప్రాజెక్టుల ప్రాతిపదికన కాకుండా .. ఆన్ గోయింగ్ ప్రాజెక్టు లు, భవిష్యత్తులో నిర్మించబోయే ప్రాజెక్టులు ప్రాతిపదికన జరగాలని కోరినప్పుడు ఎందుకు అభ్యంతరం చెప్పలేదు, ఎందుకు మౌనం దాల్చారు అంటూ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే కేడబ్ల్యూడీటీ-2 ఏర్పాటు అయిందన్నారు. పోనీ తర్వాత అయినా స్పందించారా అంటే అదీ లేదు. 2023లో కేంద్ర క్యాబినెట్ ఆమో దించి గెజిట్ నోటిఫికేషన్‌కి సిద్ధపడిన వేళ కూడా తమరు నోరు మెదపలేదని ఎద్దేవా చేశారు.



## 35 టీఎంసీలపై ఎందుకు అభ్యంతరం చెప్పలేదు

రాష్ట్ర పునర్విభజన చట్టపరంగా నదీ జలాల పంపిణీ యథా తథంగా అమలు చేయాలని మీరు కనీసం కేంద్రాన్ని కోరనైనా కోరలేదని దుయ్యబట్టారు. కేడబ్ల్యుడీటీ-2 ఏర్పాటు తగదంటూ సుప్రీంకోర్టు కైనా వెళ్లారంటే అదీ లేదు.. ఆ రకంగా మూడేళ్ల పాటు కాలయాపన చేశారు.. ఎన్నికల వేళ రాజకీయ ప్రయోజ నాలు ఆశించి కంటి తుడుపు చర్యగా సుప్రీంకోర్టులో రిట్ వేయ డం వాస్తవం కాదా అని అడిగారు. ఈ రకంగా కేడబ్ల్యూడీటీ- 2 ఏర్పాటుకు ముమ్మాటికీ జగనే కారణమని మండిపడ్డారు. రాష్ట్ర విభజన సమయంలో అంటే 2014లో అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు విభజన చట్టం ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీల నీటిని కేటాయిస్తే.. అందు లో మన రాష్ట్ర వాటాగా 512 టిఎంసిలను రాబట్టారు. తెలం గాణకు 299 టీఎంసీలు మాత్రమే కేటాయించారు.. ఆనాడు ఆ రకంగా చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడారని మంత్రి వివరించారు. అలాగే గోదావరి వరద జలాలు 80 టీఎంసీలకు సంబంధించి 35 టీఎంసీలు కర్ణాటక, మహారాష్ట్రలకు కేటా యించగా మిగిలిన 45 టీఎంసీలు మన రాష్ట్రానికి దక్కాయి అని అన్నారు. ఆ 45 టీఎంసీలు కూడా మాకే కావాలని తెలంగాణ వాదించినప్పుడు మీరు ఎందుకు అభ్యంతరం చెప్పలేదని మంత్రి ప్రశ్నించారు. సీడబ్ల్యూసీలో 20 ఏళ్ల అపార అనుభవం ఉన్న ఏకే గోయల్‌ను కేడబ్ల్యూడీటీ-2 ముందు వాదనలకు నియమించగా అతని పనితీరును కూడా జగన్ విమర్శించడం దురదృష్టకరం. అలాగే రాయలసీమ ప్రాజెక్టుల గురించి జగన్ మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ఐదేళ్ల దుష్ట పాలనలో రాష్ట్రం మొత్తం మీద 198 ప్రాజెక్టులు ప్రీ క్లోజర్ చేశారన్నారు. అందులో 102 రాయలసీమలోనే ఉన్నాయని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయనంత ద్రోహం జగన్ చేశాడని విమర్శించారు. 2014 -19 మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమ ప్రాంతా నికి సంబంధించిన నీటి ప్రాజెక్టులకు 12000 కోట్లు కేటాయించగా.. 2019 24 మధ్య జగన్ హయాంలో కేవలం 2000 కోట్లు కేటాయించడం దారుణమన్నారు. రాయలసీమకు నాటి కృష్ణదేవరాయలు తర్వాత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే జలకళ ఉట్టిపడుతోందన్నారు. రాయలసీమ రతనాల సీమ చేయా లని ధ్యేయంతో చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అలాగే రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం ఏ ప్రాజెక్టుకు ఎంత కేటాయించిందీ గణాంకాలతో సహా మంత్రి వివరించారు. పరదాల మాటున పాలన సాగించిన అలవాటున్న జగన్ ప్రజల ముందుకు వచ్చి మాట్లాడితే బాగుంటుందని సలహా ఇచ్చారు. అసెంబ్లీకి వచ్చి అర్థవంతమైన చర్చల్లో పాల్గొంటే స్పష్టమైన సమా ధానాలు వస్తాయని హితవు పలికారు. చౌకబారు విమర్శలు చేయడం, లేఖలు రాయడం పలాయన వాదాన్ని సూచిస్తోందని మండిపడ్డారు. ప్రజల ముందుకు రాలేక ముఖం చాటేస్తున్న జగన్ నైజాన్ని ప్రజలు బాగా అర్థం చేసుకున్నారని, లేఖల రాజకీయం మాని జల వనరులకు సంబంధించి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిన జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# యువత జీవితాలతో వైసీపీ చెలగాటం

- మత్తుకు బానిసలుగా తయారుచేస్తున్నారు
- డ్రగ్స్ ఎక్కడ పట్టుబడినా వారి మూలాలు
- ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి

మంగళగిరి(చైతన్యరథం): యువత జీవితాలతో వైసీపీ చెలగాటం అడుతుందని ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ హయాంలో దేశంలో డ్రగ్స్ ఎక్కడ పట్టుబ డినా మూలాలు మాత్రం ఏపీలోనే దొరికేవి. జగన్ పాలనలో మద్యానికి బానిసలై 4 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. జగన్ హయాంలో 11 వేల కిలోల డ్రగ్స్ విశాఖ మన్యంలో పట్టు బడింది. గుజరాత్ నుంచి విజయవాడకు వస్తున్నప్పుడు 9 వేల కోట్ల హెరాయిన్ పట్టుబడింది లక్షా 25 వేల కిలోల గంజాయి అనకాపల్లి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుబడింది. ఇవన్నీ జగన్ హయాంలో జరిగినవే. వైసీపీ యువతను మత్తుకు బానిసలు చేసి వారి జీవితాలను నాశనం చేసింది. యువతలో డ్రగ్స్ మహమ్మారి వేగంగా వ్యాపిస్తోంది. దేశంలో 30 ఏళ్ల లోపు యువకుల్లో 190 మిలియన్ల మంది మాదకద్రవ్యాల వాడకానికి గురవుతున్నారు. దీనివల్ల వారి ఆరోగ్యం, భవిష్యత్తు పాడవుతోంది. దీని నుంచి యువతను కాపాడటానికి దేశవ్యాప్తంగా ప్రభుత్వం, ఎన్జీవోలు, అంతర్జాతీయ సంస్థలు వివిధ కార్యక్రమాలు చేపడు తున్నాయి. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని కూటమి ప్రభుత్వం ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలో గంజాయి పేరు వినిపించకుండా ఉక్కుపాదం మోపిం ది. వైసీపీ మాత్రం డ్రగ్స్‌ను ప్రోత్సహిస్తూ యువత జీవితాలతో ఆడుకుం టోంది. ప్రభుత్వం వైసీపీ విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు పులగం కొండారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసి డ్రగ్స్ దందా నడిపిస్తూ ఈగల్ టీంకి అడ్డంగా దొరికిపోయా డు. కొండారెడ్డి వైసీపీలోని కొందరు ముఖ్య నేతలతో సన్నిహితం గా ఉంటూ వారి పార్టీలకు డ్రగ్స్ సరఫరా చేస్తూ ఆ పలుకుబడి తో పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడి పదవి దక్కించుకున్నాడు. కొండారెడ్డి వైసీపీలో ముఖ్యనేతలకు దగ్గరి వ్యక్తి. ఇలాంటి వాళ్లతో రాష్ట్రంలో గంజాయి సరఫరా పెరిగిపోయింది. వైసీపీ నాయకులు డ్రగ్స్ దందా నడిపిస్తూ యువత భవితను నాశనం చేశారు. కొం డారెడ్డి డ్రగ్స్‌తో ఈగల్ టీంకి అడ్డంగా దొరికిపోయినా ఇంతవరకు ఆ పార్టీ నుంచి ఆయనను సస్పెండ్ చేయలేదు. వైసీపీ హయాంలో విశాఖను డ్రగ్స్ రాజధానిగా మార్చారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు వేల పార్టీలు..వేడుకతో సంబంధం లేకుండా డ్రగ్స్ ఏరులై పారించారు... యువత జీవితాలతో ఆడుకున్నారు. ఇటీవల ఈగ ల్ టీంకి పట్టుబడిన లోహిత్ యాదవ్ వైసీపీ యువనేత కొండారె డ్డితో కలిసి వైజాగ్‌ని డ్రగ్స్ అడ్డాగా ఎలా మార్చారో పోలీసులకు వివరించాడు. ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కొండారెడ్డి, తాను, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్, మత్తు పదార్థాలను తీసుకునే వాళ్లం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. దొరికితే ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం అని చెప్పాడు. హత్య లు, కుట్రలు, కుతంత్రాలు, అల్లర్లు చేసేవారిని వైసీపీ పదవులు ఇచ్చి మరీ ప్రోత్సహించటం వైసీపీకి అలవాటు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను కూకటి వేళ్లతో పెకిలించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే..వైసీపీ మాత్రం డ్రగ్స్ దందాతో యువ తను నాశనం చేస్తోంది. కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంటే, తాడేపల్లి ప్యాలెస్ ఆధ్వర్యంలో వైసీపీ ముఠా గంజాయి కల్పన చేస్తోంది. కూటమి ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో అని యువతను మంచి మార్గంలో నడిపిస్తుంటే... వైసీపీ మాత్రం డ్రగ్స్ తీసుకో బ్రో అని యువత జీవితాలను నాశనం చేస్తోంది. కూటమి ప్రభుత్వం యువత జీవితాల్లో వెలుగులు నింపు తుంటే, వైసీపీ మాత్రం చీకటి మయం చేస్తోంది. డ్రగ్స్ ఎలా రవాణా చేయాలి, యువతను ఎలా నాశనం చేయాలి, భవిష్యత్తు లేకుండా ఎలా చేయాలి... అనే నీచపు పనులు ఎలా చేయాలో వైసీపీ నేర్పుతోంది. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను గత వైసీపీ పాలనలో గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు. గంజాయి సరఫరాకు ఆంధ్రను దేశ రాజధానిగా వైసీపీ నిలిపింది. వైసీపీ పాలనలో దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా మూలాలు ఏపీలోనే బయటపడ్డాయి. టీడీపీ హయాంలో పారిశ్రామిక అభి వృద్ధిలో ముందున్న ఏపీ, వైసీపీ పాలనలో గంజాయి అక్రమ రవాణాలో అగ్రస్థానానికి చేరింది. కూటమి ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై పటిష్ఠ చర్యలు ద్వారా 'గంజాయి ఆంధ్రప్రదేశ్' అనే మచ్చను తొలగించి, మళ్లీ 'అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్'గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోంది. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను పూర్తి గా నిర్మూలించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పరివే క్షిస్తోంది. నేడు రాష్ట్రంలో గంజాయి మత్తు యువత దరి చేరకుం డా కూటమి ప్రభుత్వం ఈగల్‌తో పటిష్ట చర్యలు చేపట్టింది. ప్రజ లు గమనిస్తున్నారు. హైదరాబాద్‌లో ఆడిన హైడ్రామా, సృష్టించిన వీరంగం అక్కడ చెల్లింది. ఇక్కడ చెల్లదు. వైసీపీ వారు వ్యక్తిగత హననానికి పాల్పడుతున్నారు. వ్యంగమైన పోస్టులు పెట్టటం చేస్తు న్నారు. అలజడులు సృష్టించడం వైసీపీ లక్షణం. కూటమి ప్రభు త్వం దాన్ని పెంచి పోషించదు. వైసీపీ నిర్వహించే సభల్లో యువ తకు దిశా నిర్దేశం చేసి వారిని మంచి నడవడికలో నడిచేలా చేయాలి..కానీ వారిని తప్పుదారి వైపు నడిపిస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.



# ఆన్‌లైన్‌లో పేర్ల మార్పు.. భూ ఆక్రమణ





- **వైసీపీ నాయకుల నిర్వాకం**
- **తమ పేర్లతో అక్రమ ఎంట్రీలు**
- **ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపా టి రాజేంద్రప్రసాద్, ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి.కుమార్ అర్జీలు స్వీకరిం చారు. కాకినాడ జిల్లా ఉప్పాడ కొత్తపల్లి మండలం పొన్నాడ గ్రామానికి చెందిన వెంకన్న దొర సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో 1994లో సర్వే నెం.209లోని 7.10 ఎకరాల భూమిని కొనుగోలు చేశాను. అందులో 4 ఎకరాలు రిజిస్ట్రేషన్, 3.10 ఎకరాలు జీవితకాల ఒప్పందం ద్వారా తమ భార్య పేరుపై ఉన్నాయి. ఆ భూమి సెబ్ పరిధిలోకి రావడంతో వెబ్‌ల్యాండ్ నమోదు కాలేదు. అయితే 2023లో కొంతమంది వైసీపీ నాయకులు అక్ర మంగా ఆక్వా సంస్థకు తమ భూమిని అప్పగించి దాదాపు రూ.50 లక్షల విలువైన ఇసుకను తరలించుకున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు.

## వైసీపీ నాయకుల దందా

కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం గంజిహళ్ళి గ్రామానికి చెందిన బజీర గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం లో సర్వే నెం. 531/2లో మొత్తం 5 ఎకరాలు 05 సెంట్ల భూమి ఉంది. తమ పేరుపై పట్టా పాసుపుస్తకం అధికారికంగా మంజూ రైంది. భూమిపై పూర్తి యాజమాన్య హక్కులు ఉన్న గత ప్రభుత్వ కాలంలో వైసీపీ నాయకులు భూమిని అక్రమంగా ఆక్రమించి రికార్డుల్లో తమ పేర్లకు మార్చుకున్నారు. మాల చిన్న రంగన్న, మాల పెద్ద రంగన్న, కుంకునూరు జయరాముడు, మునగాల శ్రీరాములు అందరూ కలిసి కుట్ర పన్ని తమకు తెలియకుండా మొత్తం 5.05 ఎకరాలను రెవెన్యూ రికార్డులు ఆన్‌లైన్ అడంగల్ ఆర్ఓఆర్‌లో అక్రమంగా ఎంట్రీలు చేశారు. తదుపరి పెద్దల సమక్షంలో పంచాయితీ జరగగా వారి పేర్లను తొలగించి మళ్లీ తమ పేరుకు ఆన్‌లైన్ చేయిస్తామని పెద్దల ముందు ఒప్పుకున్నారు. అయితే అమలు చేయకపోగా ఇప్పుడు మళ్లీ అదే భూమిపై తమదే హక్కు అంటూ గొడవలకు దిగి తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## కేసు దర్యాప్తులో పోలీసుల నిర్లక్ష్యం

పల్నాడు జిల్లా పెద్దకూరపాడు మండలం ముస్సాపురం గ్రామానికి చెందిన చిన్నమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త అనారోగ్యాన్ని అవకాశంగా తీసుకుని కుమార్తె దాసరి శాంతకుమారి, అల్లుడు వెంకటేశ్వర్లు, వారి కొడుకు తరుణ్, అల్లుడు కాకుమాను శ్రీహరి కలిసి పన్నాగం పన్ని మొత్తం 1 ఎకరం 43 సెంట్లు వారసత్వ భూమిని యూనియన్ బ్యాంక్ ఎఫ్డీ రూ.8 లక్షలను మోసపూరిత పత్రాలతో అక్రమంగా దఖలు/ విత్‌డ్రా చేసుకున్నారు. నిద్ర మాత్రలు వాడటం ద్వారా భర్తను స్పృహ తప్పేలా చేయడం వల్ల 9 జనవరి 2021న భర్త మరణా నికి కారణమయ్యారు. కోర్టు జోక్యంతో 2024 జనవరిలో పెద్దకూ రపాడు పోలీస్‌స్టేషన్‌లో ఐపీసీ 420 సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటికీ పోలీసు శాఖ ఇప్పటికీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయకుండా కేసును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందన్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## భూమిని అప్పగించాలి

కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన అప్పన్న గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గుడివాడ పట్టణంలో 226 చ.గ. స్థలాన్ని గత 60 సంవత్సరాలుగా వినియోగిస్తూ 31-03-2026 వరకు మున్సిపా లిటీ పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. 508-బీ ఫారం పట్టాలు, కరెంట్ బిల్లులు, 3బీ పట్టాలు, జీపీఎస్ సర్వే రికార్డులు తమ పేరుమీదనే ఉన్నాయి. అయితే మున్సిపల్ రికార్డుల్లో తూర్పు నడకదారి కలిపి సరిహద్దులు ఇప్పటి వరకు ఖరారు చేయక పోవడం వల్ల స్థల వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 226 చ.గ. స్థలాన్ని తూర్పు సరిహద్దుతో పాటు తమకు అప్పగిం చేలా చర్యలు తీసుకోవాలని కోరాడు.

## భూమిని తగ్గించి నమోదు చేశారు

పల్నాడు శావల్యాపురం మండలం మతుకుపల్లి గ్రామానికి చెందిన పవన్‌కుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమకు మొత్తం 4 ఎకరాల భూమి ఉన్నప్పటికీ ఆన్‌లైన్ రికార్డుల్లో తప్పుగా 12.24 సెంట్లుగా మాత్రమే నమోదు అయింది. ఈ తప్పిదాన్ని సవరించుకోవడానికి శావల్యాపురం తహసీల్దార్ కార్యాలయంలో పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ అధికారులు పట్టించు కోలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## అక్రమంగా భూమిలోకి ప్రవేశం

చిత్తూరు జిల్లా మండలం బుచ్చినాయుడి కండ్రిగ నిర్వాకోట గ్రామానికి చెందిన వెంకటరమణయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ కుటుంబం పూర్వీకులుగా వ్యవసాయం ద్వారా జీవనం సాగిస్తూ సర్వే నెంబర్ 6/1(1)లో 0.80 సెంట్ల భూమిని తరతరాలుగా వినియోగిస్తూ ఆ భూమికి సంబంధించి పాస్‌బుక్ సహా అన్ని అధికారిక భూ రికార్డులు తమ పేరుతో ఉన్నాయి. 2019న బత్తుల లక్ష్మయ్య పేరున భూమి రిజిస్ట్రేషన్ జరిగి అనం తరం 21-10-2021న మండల తహసీల్దార్ ద్వారా అక్రమంగా పాస్‌బుక్ జారీ చేయబడ్డాయి. అంతేకాక లక్ష్మయ్య, ఒత్తల వెం కటేష్, సజ్జారావు సుమతి, అమృతాది బెంగయ్య, అమ్మలాలు మనోహర్ కలిసి దౌర్జన్యంగా వ్యవహరించి బెదిరింపులకు దిగుతూ కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ భూమిలోకి ప్రవేశించి దున్నుతున్నా రు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## భూమి హక్కులు కల్పించాలి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం గ్రామానికి చెందిన చిన్న వెంకటేశ్వర్లు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 74లో 3 ఎకరాలు 37 సెంట్లు, అలాగే సర్వే నంబర్ 70లో 8 ఎకరాలు 36 సెంట్ల భూమి తమ పూర్వీకుల నుంచి వారసత్వం గా తమ కుటుంబానికి సంక్రమించింది. అయితే జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆర్డర్‌లో భూమి తమ కుటుంబానికి చెందిన 8 మంది సభ్యులకు పంచబడినట్లు చూపించినప్పటికీ ఇప్పటి వరకు సమానంగా పంచి ఇవ్వడం జరగలేదు. ఆ కలెక్టర్ ఆర్డర్‌లో పేరు ఉన్న 8 మంది వారసులకు భూమిని సమానంగా పంచి ఇవ్వకుండా ఆ భూమిని పోలవరం నిర్వాసితుల పరి హారం జాబితాలో ఉంచారు. దీనివల్ల తమకు రావాల్సిన హక్కు లు అందకుండా ఉన్నాయి. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## భూమి ఆక్రమణ యత్నం

వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామా నికి చెందిన రాముడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్లు 394/2, 395/2లో ఉన్న 10 ఎకరాలు 1.89 సెంట్ల భూమికి సంబంధించి 29-06-1979 తేదీన డీకేటీ హక్కులు మంజూరయ్యాయి. అయితే 2004 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రామిరెడ్డి, రాజకీయ ద్వేషంతో తమ ఇంటిపై దాడి చేయించి ఇంటిని కాల్చి పూర్తిగా కూల్చివేయించారు. అంతేకాక తన అనుచరుడైన యంతపు కుళ్ళాయప్ప తండ్రి దస్తగిరి తమ భూమిని ఆక్రమిం చుకునేలా కుట్ర పన్ని బెదిరింపులు చేసి జీవనోపాధిని దెబ్బ తీస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.



## భూమికి అక్రమంగా పాస్‌పుస్తకాలు

ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం బృందావనం గ్రామానికి చెందిన హరిసింగ్ నాయక్ గ్రీవెన్స్ అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 12లో య 3.70సెంట్ల ప్రభుత్వ భూమిని 1984 వరకు సాగు చేసుకుంటూ ఉన్నాం. 1984లో ప్రభుత్వం తమ తాండా ప్రజలకు ఇళ్ల స్థలాల మంజూరుకు తమ భూమిని స్వాధీనపరచుకున్నా వేరే భూములు కేటాయించడంతో తమ సాగు భూమి ఖాళీగా వదిలేశాం. ఈ పరిస్థితిని ఉపయోగించుకుని వగితిత్తుల శీనానాయక్ తమ భూమిని అక్రమంగా దున్ని తమ పేరుతో తప్పుడు పాస్‌బుక్ నమోదు చేసుకున్నాడు. భూమి గురించి ప్రశ్నిస్తే తమపై దౌర్జ న్యానికి పాల్పడ్డాడు. మండల, జిల్లా అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టినప్పటికీ ఇప్పటికీ న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## భూమికి హద్దులు చూపించాలి

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నడికుడి గ్రామానికి చెందిన రామాంజనేయులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.127-10-2బీ1లో 1.80 సెంట్లు భూమి పూర్వీకుల నుంచి తమకు సంక్రమించి గత 45 సంవత్సరాలుగా సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాను. అయితే నల్లబోతుల బోడయ్య అనే వ్యక్తి 3 నకిలీ పాస్‌బుక్లు సృష్టించి తమ భూమిపై ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నా డు. దీనిపై 2023లో గౌరవ హైకోర్టును ఆశ్రయించగా అప్పటి తహసీల్దారు ప్రవీణ్‌కుమార్ కోర్టుకు సమర్పించిన నివేదికలో ఈ భూమి 45 సంవత్సరాలుగా తమ స్వాధీనంలోనే ఉందని.. బోడయ్య పేరుకు 1బీలో ఎలాంటి నమోదు లేదన్నారు. 45 రోజులలో భూమికి హద్దులు నిర్ణయిస్తామని హైకోర్టుకు రాత పూర్వకంగా హామీ ఇచ్చినా ఇప్పటివరకు రెవెన్యూ శాఖ ఏ చర్య లు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## ఇంటి పత్రాల చోరీ.. ఆక్రమణ యత్నం

గుంటూరు స్వర్ణాంధ్రనగర్‌కు చెందిన లావణ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గుంటూరు నగరంలో 8 నెలల క్రితం సమ్మా వెంకట్రావమ్మ నుంచి ఇల్లు కొనుగోలు చేశాం. ఇంటి పన్ను, కరెంట్ బిల్లు సహా అన్ని తమ పేరుమీదే ఉన్నప్పటికీ పులి రమేష్, లక్ష్మణ్ తదితరులు అక్రమంగా ఇల్లు వారిదంటూ తమను పిల్లలతో సహా కొట్టి వస్తువులు బయటికి విసిరి ఇంటి పత్రాలను దొంగిలించి బెదిరింపులకు పాల్పడుతున్నారు. పోలీ సులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్క రించాలని కోరారు.

# సాలూరు పట్టణానికి రూ.100కోట్లు విలువైన తాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన



సాలూరు (చైతన్యరథం): సాలూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించేందుకు, మున్సిపల్ ఈఎన్‌సీ శుక్రవారం గిరిజన సంక్షేమ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ... సాలూరు మున్సిపాలిటీలో జరుగుతున్న పలు పనులు చాలా నెమ్మదిగా, సాగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఈఎన్‌సీ తక్షణమే మున్సిపాలిటీ ప్రాజెక్టులను సమగ్రంగా పరిశీలించి, అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రికి తెలియచేశారు. సాలూరు పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికై ప్రభుత్వం ఆమోదించిన రూ.100 కోట్ల భారీ తాగునీటి ప్రాజెక్టు గురించి మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. అవసరమైన ప్రక్రియలు పూర్తిచేసి త్వరలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రికి తెలిపారు. సాలూరు అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి పనిని నాణ్యతతో ముందుకు తీసుకెళ్లేలా కఠినంగా పర్యవేక్షిస్తామని మంత్రి స్పష్టం చేశారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో మౌలిక వసతులను బలోపేతం చేయడం అత్యవసరమైందని, ఈ దిశగా ప్రభుత్వం ప్రతి అడుగూ వేస్తుందని మంత్రి తెలిపారు. ఈ భేటీలో ఈఎన్‌సీ, సీఈ, ఈఈ, డీఈహెచ్‌ఓ, సాలూరు మున్సిపాలిటీ డీఈ పాల్గొని సంబంధిత విభాగాల ప్రస్తుత పనులపై వివరాలు అందించారు.

# టీడీపీ కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి



అరకు (చైతన్యరథం): గ్రామస్థాయి టీడీపీ కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే విజయచంద్ర కోరారు. శనివారం అరసాడ గ్రామంలోని నిర్మించిన టీడీపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి కార్యకర్తలే నాంది అని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రామస్థాయి కార్యకర్తలే ముందుండి నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు రామ్మోహన్ నాయుడు, వెంకట నాయుడు, పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కురుపాం (చైతన్యరథం): విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. శనివారం కురుపాం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గంజాయి, నాటు సారా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చెప్పారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, నిరంతరం శ్రమించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని విద్యార్థులకు సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ సుందరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మార్కుల కోసం పిల్లలను ఒత్తిడి చేయకండి

**• చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమే : మంత్రి అనిత**



నక్కపల్లి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో హాకీ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తానని హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. నక్కపల్లిలో రాష్ట్రస్థాయి అండర్ 19 బాల బాలికల హాకీ క్రీడా పోటీలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్న మంత్రి.. వారి నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం హాకీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం విద్యార్థులకు చదువుతోపాటు మానసిక, శారీరక ఆరోగ్యం అవసరమన్నారు. ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు చూస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి చేయకుండా, క్రీడల పట్ల ఆసక్తి పెరిగేలా దృష్టి సారిస్తే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. మహిళా క్రికెట్ ప్రపంచ కప్లో రాష్ట్రం తరపున భాగస్వామిగా ఉన్న మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 కోట్లు ప్రోత్సాహకంగా ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని వెల్లడించారు.

# టిడ్కో గృహాలే నా తొలి ప్రాధాన్యత : మంత్రి రామానాయుడు

**• పాలకొల్లులో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి**



పాలకొల్లు (చైతన్యరథం): పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పేదలు, మహిళల సొంతింటి కల టిడ్కో గృహాలే నా తొలి ప్రాధాన్యతని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు పట్టణంలో కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. స్వయంగా మోటార్ సైకిల్ నడుపుతూ అధికారులు, కూటమి నాయకులతో కలిసి తిరిగారు. ఆయా పనులపై అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పేదల సొంతింటి కల తీర్చేలా టిడ్కో గృహాల పనులపై ప్రత్యేక దృష్టి సాధించానని... అందులో భాగంగా కొద్దిపాటి అసంపూర్తిగా నిలిచిన గృహాలను పూర్తి చేసి అందజేయడం జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో పూర్తయిన గృహాలను అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తాకట్టుపెట్టి నిధులను మళ్లించింది అన్నారు. ప్రతి లబ్ధిదారునికి ఆరు లక్షలతో గృహాలను టిడిపి ప్రభుత్వం నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం ఆరు లక్షల అప్పు నెత్తిన పెట్టిందన్నారు. టిడ్కో గృహాల కాలనీ ప్రాంతంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసేలా ప్రాధాన్యత క్రమంలో పనులు జరుగుతున్నాయన్నారు. టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి 12.60 కోట్లు మంజూరు అయితే దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో పూర్తికాకపోగా జరిగిన కొద్దిపాటి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా జరిగాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఆరోగ్యపరంగా నాణ్యమైన సేవలందేల కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రి పనులను గాడిలో పెట్టామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ భవనం, ముస్లిం షాదీ ఖానా, క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, అబ్దుల్‌కలాంపార్క్, రామగుండం ఉద్యానవనం వంటి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, కూటమి నాయకులు పెచ్చెట్టిబాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, బోనం నరసయ్య ధనాన్ని సూర్య ప్రకాష్ అల్లంతాజుద్దీన్ మహమ్మద్ జానీ వల్లభ శ్రీనివాస్ మండల రాంప్రసాద్ కెలారి రామారావు పాల్గొన్నారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యం : ఎమ్మెల్యే గౌతు

**•హైస్కూల్ ఆవరణలో 37వ రాష్ట్రస్థాయి బాలబాలికల టెన్నీకాయిట్ పోటీలు ప్రారంభం**



పలాస (చైతన్యరథం): క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం సొండి పూడి జడ్పీ హై స్కూల్ ఆవరణలో 37వ రాష్ట్రస్థాయి బాలబాలికల టెన్నీకాయిట్ పోటీలను ఎమ్మెల్యే క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. ఇక్కడ ప్రతిభ చూపినవారు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లా సంతోష్‌కుమార్, కార్యదర్శి సత్యనారాయణ, టీడీపీ నాయకులు భావన దుర్యోధన, దాసరి తాతారావు, పీరుకట్ల విఠల్ రావు, లబ్బ రుద్రయ్య, భాస్కర్, చంద్రశేఖర్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

# దేశంలో 56 శాతం మందికి ఉద్యోగర్హత నైపుణ్యాలు... టాప్ -4లో తెలంగాణ, ఏపీ మహిళలు

అమరావతి (చైతన్యరథం): దేశంలో ఉద్యోగాలు చేయడానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన యువత 56.35 శాతం మంది ఉన్నారని తాజా నివేదిక చెబుతోంది. 2022తో పోల్చితే ఇది దాదాపు 2 శాతం అధికమని తెలిపింది. ఇక, నైపుణ్యాల ఎక్కువగా కలిగిన రాష్ట్రాల్లో ఉత్తర్ ప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. అలాగే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మహిళల ఉద్యోగర్హతలో మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. ముఖ్యంగా మహిళలు పురుషులను అధిగమించడం విశేషం. ఏఐ వినియోగం కూడా పెరుగుతోంది. దేశంలో ఉద్యోగాలు చేయడానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన యువత 56.35 శాతం మంది ఉన్నట్టు తాజా నివేదిక పేర్కొంది. భారత ఉద్యోగర్హత నైపుణ్యాల నివేదిక-2026 పేరుతో చేపట్టిన ఈ సర్వేలో 78.64 శాతం మందితో ఉత్తర్ ప్రదేశ్ మొదటి స్థానంలోనూ.. మహారాష్ట్ర(75.42%), కర్ణాటక (73.85%), కేరళ (72.16%), ఢిల్లీ (71.25%) తర్వాతి స్థానాల్లోనూ ఉన్నాయి. వీబాక్స్ సంస్థ ఏఐసీటీఈ, సీఐఐ సహకారంతో ఈ సర్వేను చేపట్టింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 7 లక్షల మందికి గ్లోబల్ ఎంప్లాయిబిలిటీ టెస్ట్ (గెట్)ను నిర్వహించింది. ఇందులో 56.35 శాతం మంది 60% పైగా స్కోర్ సాధించారు. ఇక, పని చేయడానికి ఇష్టపడే మహిళల విషయానికి వస్తే టాప్ 10 రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. వీటి కంటే ముందు రాజస్థాన్, కేరళ ఉన్నాయి. ఉద్యోగ నైపుణ్యాల జాతీయ సగటులో పురుషులను మహిళలు అధిగమించడం చెప్పుకోదగ్గ అంశం. మహిళల సంఖ్య 54%గా ఉంటే.. పురుషుల సంఖ్య 51.5%గా ఉంది. మహిళల్లో నైపుణ్యాల మెరుగుదలకు హైబ్రిడ్ పని విధానం, డిజిటల్ నైపుణ్యాభివృద్ధి దోహదం చేశాయి. మూడేళ్ల కిందట 53.28% మంది ఉద్యోగ నైపుణ్యాలు కలిగి ఉండగా.. వచ్చే ఏడాదికి ఇది 54%గా ఉంటుందని అంచనాకు వచ్చారు. వృత్తి విద్యా కోర్సులు పూర్తిచేసినవారిలో ఉద్యోగర్హత నైపుణ్యాల విషయానికి వస్తే ఎంబీఏ గ్రాడ్యుయేట్స్‌లో 72.76%, బీటెక్ 70.15% మందికి ఉపాధి సామర్థ్యాలు ఉన్నాయి. కానీ, 2025తో పోల్చితే 2026కి ఇవి తగ్గడం గమనార్హం. ఎంబీఏ చేసినవారిలో 5%, బీటెక్ గ్రాడ్యుయేట్లలో 1.35% తగ్గింది. ఇంగ్లీష్ భాష సామర్థ్యం అత్యధికంగా ఉన్నవారిలో 68.23%తో మహారాష్ట్ర మొదటి స్థానంలోనూ.. తర్వాతి పంజాబ్, ఢిల్లీ నిలిచాయి. క్లిష్టమైన ఆలోచన నైపుణ్యాల్లోనూ టాప్‌లో మహారాష్ట్ర (68.23%), ఉత్తర్‌ప్రదేశ్ (67.89 %) ఉండటం విశేషం.

## వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం.. రోడ్లు అధ్వానం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రోడ్లు గుంతల మయమై అధ్వానంగా మారాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో గుంతలరహిత రోడ్లే లక్ష్యంగా పనిచేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని వినుకొండ- కారంపూడి రాష్ట్ర హైవేపై భారీగా ఏర్పడి వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారిన గుంతల మరమ్మత్తుల పనులను చీఫ్ విప్ జీవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 10 లక్షల కోట్లు అప్పులు చేసి అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు. ఐదేళ్లగా కొత్త రోడ్లు వేయడం అటు నుంచి పాత రోడ్లకు మరమ్మత్తులను కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. 2015-16 సంవత్సరం టిడిపి పాలనలో ఈ రోడ్డు వేయడం జరిగిందని, ఐదేళ్ళ రోడ్డు మరమ్మతులకు నిధులు ఇవ్వకుండా ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జిల్లా పరిషత్, మునిసిపల్ ఇలా ఏ శాఖకు సంబంధించిన రోడ్లు చూసిన అధ్వానంగా తయారయ్యాయని అన్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో వాహన రాకపోకలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని రోడ్లకు నిధులు కేటాయించడం, మరమ్మత్తులు పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగానికి ఆదేశించడం జరిగిందన్నారు. గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడుకి ప్రజల సహకారం అందించాలని కోరారు.

## దేశానికి యువతే భవిష్యత్తు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

●అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు 32వ డివిజన్‌లోని బండ్లమూడి హనుమాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన సర్వీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన ఉత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై, యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువజనోత్సవాలను పురస్కరించుకుని జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ సాంస్కృతిక కార్యక్రమాలు యువత ప్రతిభను అగ్రస్థాయికి తీసుకెళ్లే అత్యుత్తమ వేదిక అని, ఇలాంటి అవకాశాలను ఒకసారి కోల్పోతే తిరిగి రావని, అందుకే ప్రతి విద్యార్థి ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. సక్సెస్ అంటే కేవలం డాక్టర్, ఇంజనీర్ లేదా పొలిటికల్ లీడర్ అవ్వడం కాదని, సంతోషంగా ఉండే రంగంలో రాణించడమే నిజమైన విజయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. నేటి సమాజం ఓపెన్ ప్లాట్ ఫారంలా మారి సమాన అవకాశాలు అందిస్తున్నందున, తమ లక్ష్యాల సాధనలో దృఢంగా ముందుకు సాగాలని యువతకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఆడ-మగ సమాన అవకాశాలు సాధారణం కావాలని, దాన్ని గొప్పగా చెప్పుకోవాల్సిన అవసరం కూడా లేకుండా సమాజం అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## రాజధాని మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ...



అమరావతి (చైతన్యరథం): రాజధాని మహిళలు స్వయంగా తయారు చేసిన వంటకాల స్టాల్‌ను మంత్రి నారాయణ పరిశీలించారు. ఆర్గానిక్ మిల్లెట్స్‌తో తయారు చేసిన వంటకాలను పరిశీలించారు. అంతేకాకుండా మహిళలు తయారు చేసిన మిల్లెట్స్ రాగిజావను తాగిన మంత్రి.. వంటకాలు బాగున్నాయంటూ కితాబిచ్చారు. మహిళలు ఇంటికే పరిమితం కాకూడదనే సంకల్పంతో అమరావతి రాజధానిలోని 29 గ్రామాల్లో ఉన్న మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ ఆధ్వర్యంలో పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఉండవల్లి రూరల్, అర్బన్, మందడం, అనంతవరం, ఎర్రబాలెం గ్రామాల్లో సుమారు 250 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంత్రి నారాయణ సర్టిఫికెట్లు అందజేశారు.

## 'జగనన్న మహిళా భీమా పథకం' పేరుతో వైసీపీ స్కాం

● గుంటూరులో వెలుగుచూసిన వైసీపీ నాయకుల మరో అవినీతిబాగోతం

● డ్వాక్రా మహిళలను మోసగించి సహకార బ్యాంకులో కోట్లాది రూపాయల దోపిడీ




గుంటూరు (చైతన్యరథం): కవితకు కాదేది అనర్హం అన్నట్లు.. అవినీతికి కాదేది అనర్హం అన్నట్టు వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని అవినీతి కార్యక్రమాలు స్పష్టం చేసాయి. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ దోచుకునే కార్యక్రమాలకు వైసీపీ నేతలు శ్రీకారం చుట్టారు అనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపించాయి. ప్రభుత్వ సొమ్మును వైసీపీ నేతలు దోచుకున్నారనే అంశంలో వెలుగులోకి వస్తున్న విషయాలు ఆశ్చర్య పరుస్తున్నాయి. తాజాగా సహకార బ్యాంకులలో జరిగిన కుంభకోణం అత్యంత సంచలనం అయింది.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో.. వైసీపీ హయాంలో సహకార బ్యాంకుల్లో భారీ కుంభకోణం జరిగినట్లు వస్తున్న వార్తలు సంచలనంగా మారాయి. కో-ఆపరేటివ్ బ్యాంక్ చరిత్రలో గుంటూరు జిల్లా నల్లపాడు సహకార బ్యాంకులో భారీ స్కాం జరిగినట్లు తాజాగా వెల్లడి అయింది. కోట్లాది రూపాయలను వైసీపీ నేతలు దోచుకున్నారు అనే ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై విచారణ చేపట్టగా.. లక్షలాది డ్వాక్రా మహిళలను మోసగించి నిలువు దోపిడీకి పాల్పడ్డారని గుర్తించారు. 'జగనన్న మహిళా భీమా పథకం' పేరుతో ఎక్కడికక్కడ కోట్లాది రూపాయల స్కాం చేసినట్టు తేల్చారు. సహకార బ్యాంకు నల్లపాడు శాఖలో అక్రమాలపై తాజాగా విచారణ జరగగా.. ఒక్క గుంటూరు నల్లపాడు సహకార బ్యాంకు శాఖలోనే బోగస్ రుణాలతో రూ.22.25 కోట్ల అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు తమ విచారణలో గుర్తించారు. బాధ్యులైన ఉద్యోగులపై సెక్షన్ 59 ప్రకారం చర్యలకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో అత్యవసరంగా బ్యాంకు పాలక వర్గం సమావేశం అయింది. జీఎంలు కృష్ణవేణి, అజయ్ కిశోర్‌ను సస్పెండ్ చేస్తూ బ్యాంకు పాలకవర్గం తీర్మానం చేసింది. 796 మందిపై సివిల్, 186 మందిపై క్రిమినల్ చర్యలకు 27 మందిపై క్రమశిక్షణ చర్యలకు బ్యాంకు పాలకవర్గం తీర్మానించింది.

# స్థానిక సమరంపై ఎన్నికల సంఘం దృష్టి

● త్వరలోనే మోగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా.. ? ఓట్ల జాబితాపై కసరత్తు చేస్తున్న అధికారులు




ఆంధ్రప్రదేశ్ లో గడువు పూర్తి అవుతోన్న స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు మొదలుపెట్టింది. ఓటర్ల జాబితా సహా పలు కీలక అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి సారించింది. ఎన్నికలపై మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ నీలం సాహ్ని లేఖలు రాసారు. 175 నియోజకవర్గాల్లోని ఓటర్ల జాబితాను ఈసీ నుంచి ఎన్నికల సంఘం తీసుకుంది. ఓటర్ల జాబితాలో ఉన్న అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి సారించింది.

కొందరు ఓటర్లు ప్రాంతం మారిపోవడం. మరికొన్ని చోట్ల ఓటు హక్కు ఉండటం, కొత్త ఓటర్ల నమోదు, కొందరు ఓటర్లు మరణించడం సహా అనేక అంశాలను పరిశీలిస్తోంది. దీనిపై పూర్తి కసరత్తు చేస్తోన్న ఎన్నికల కమీషన్.. తుది జాబితాను రెండు నెలల్లో ఖరారు చేసే అవకాశం కనపడుతోంది. రిజర్వేషన్ల ఖరారు తర్వాత నోటిఫికేషన్ ఇచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఇప్పటికే పార్టీ క్యాడర్ ను రాజకీయ పార్టీలు సిద్ధం చేస్తున్నాయి. త్వరలోనే రాజకీయ పార్టీలతో కూడా ఎన్నికల సంఘం భేటీ కానుంది.

ఎన్నికల నిర్వహణ కోసం ఎస్ఈసీ వద్ద 1.20 లక్షల బ్యాలెట్ బాక్సులు ఉండగా.. అదనంగా లక్ష బ్యాలెట్ బాక్సులు తెప్పించే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. ఎన్నికల కోసం పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ నుంచి అదనపు సిబ్బందిని కూడా కోరే అవకాశం ఉంది. వైసీపీ హయాంలో 2021 ఫిబ్రవరి, ఏప్రిల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలపై తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనితో ఈసారి ఆ తరహా విమర్శలు రాకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం జాగ్రత్తలు తీసుకుంటుంది. ఆ ఎన్నికల గడువు.. వచ్చే ఏడాది ఏప్రిల్ 2న ముగియనుంది. మార్చి 17న మున్సిపాలిటీల గడువు, 2026 సెప్టెంబర్ 3, 4 తేదీల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీల గడువు ముగియనుంది. ఇక ఇదే సమయంలో కీలకమైన పంచాయతీల విలీన ప్రక్రియకు ఈ నెలాఖరుకల్లా క్లియరెన్స్ వచ్చే అవకాశం ఉంది.

## సచివాలయ సిబ్బంది అలసత్వాన్ని సహించం : ఎమ్మెల్యే నసీర్

● క్షేత్రస్థాయిలోకి ప్రభుత్వ సేవలను తీసుకెళ్లాలి



గుంటూరు (చైతన్యరథం): క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలను చేరువ చేసే సచివాలయ వ్యవస్థలో అలసత్వం, నిర్లక్ష్యం ప్రజలకు శాపం కాకూడదని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 44,46,47 సచివాలయాలను శనివారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొన్ని సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో లేకపోవడం, రిజిస్టర్ల నిర్వహణలోపాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఒక్కో రిజిస్టర్ ను పరిశీలించి సిబ్బంది సంఖ్య, విధులు, ఎంత మంది అందుబాటులో ఉన్నారు? ఎలాంటి విధులకు వెళ్లారు? ప్రతి రోజూ ఎన్ని సర్వీసులు వస్తున్నాయి ? వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయాల సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థను నిర్దిష్ట ప్రణాళికలు లేకుండా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు సచివాలయాలు వారధిగా పని చేయాలని సూచించారు. సమస్యలపై వచ్చే ప్రజలకు సరైన సమాచారం అందిస్తూ సేవలందించాలన్నారు. సచివాలయాలను దాటి సమస్యలు ఉన్నతాధికారుల గ్రీవెన్స్‌కు వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమాన స్థాయిలో అమలు చేస్తున్నామని వెల్లడించారు. వీటిని ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు సచివాలయ సిబ్బంది నిబద్ధత, చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు. ప్రజలకు అందించే సేవల్లో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు.

# విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించండి

## అధికారులకు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశం



కనిగిరి, (చైతన్యరథం): కనిగిరి నియోజకవర్గంలో ఏర్పడుతున్న విద్యుత్ సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో విద్యుత్ శాఖ కన్స్ట్రక్షన్, స్థానిక ఆపరేషన్ అధికారులతో నియోజకవర్గంలో సుమారు 95 కోట్ల రూపాయలతో ఆర్డీఎస్ఎస్ పథకం క్రింద చేబడుతున్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరిత గతిన మరింత నాణ్యతతో నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు లేదా మరమ్మతులు అవసరమైన ప్రాంతాలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి ఆలస్యం చేయకుండా మార్పులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మరియు కాలనీలలో పాడైన స్తంభాలు, కేబుల్ వైర్ల మార్పిడికి వెంటనే అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజలకు ప్రమాదాలు లేకుండా సురక్షిత విద్యుత్ అందించాలని ఆదేశించారు. రోడ్ల మధ్య అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విరిగిపోయిన స్తంభాలు, విద్యుత్ లైన్ల వల్ల ప్రమాద అవకాశాలు ఉన్న ప్రాంతాలు వంటి వాటిని అత్యవసరంగా తొలగించాలన్నారు. విద్యుత్ సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఏవైనా సమస్యలు వస్తే వాటిని పరిధిలో గలవి వెంటనే పరిష్కరించాలి. పరిష్కరించలేని పరిస్థితిలో ఉన్నతాధికారులకు నివేదించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమస్యలను తీర్చాలి. అవసరం అయితే ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ ఉమా కాంత్, కన్స్ట్రక్షన్ ఈఈ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

## ఎల్ఆర్ఎస్ బీపీఎస్ పథకాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): నగరపాలక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల గోడపత్రికలను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో, ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు మాట్లాడుతూ భవన యజమానుల సౌకర్యార్థము రాష్ట్ర ప్రభుత్వం బి.పి.ఎస్ - 2025 ఎల్.ఆర్.ఎస్ - 2025 పథకాల మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. బి.పి.ఎస్ పథకంలో 01-01-1985 నుంచి 30-08-2025 మధ్యకాలంలో అనధికారికంగా, అనుమతికి మించి నిర్మించిన భవనాలను 11-03-2026 తేదీ లోపల ఆన్లైన్ ద్వారా దాఖలు చేసుకోవాలని తెలియజేశారు. పూర్తి వివరాల కోసం వెబ్సైట్ ను సంప్రదించాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ - 2025 పథకంలో అనధికార లేఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తూ యాజమాన్యపు హక్కును పొందేందుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 30-06-2025 తేదీకి ముందు వేసిన అనధికార లేఅవుట్లలోని రిజిస్టర్ కాబడిన అనధికార ప్లాట్లను ప్రణాళిక బద్ధంగా క్రమబద్ధీకరించేందుకు ఈ పథకాన్ని కొనసాగిస్తున్నామని తెలియజేశారు. పూర్తి వివరాలకు 1800-425-1113 టోల్ ఫ్రీ నెంబరును లేదా 7981651881 నెంబరు హెల్ప్ లైన్ ను సంప్రదించాలని, అధికారిక వెబ్సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆవిష్కరించిన గోడపత్రికలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించేలా, బిపిఎస్ స్టిక్కర్లను అన్ని అనధికార భవనాలకు అంటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు, కావ్య క్రిష్ణా రెడ్డి, ఇంటూరి నాగేశ్వర రావు, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమీషనర్ నందన్, కావలి, కందుకూరు మున్సిపల్ కమీషనర్లు, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారుల నుండా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి జన్మదిన వేడుకలు

## బసవతారకం కేన్సర్ ఆసుపత్రిలో సిబ్బందికి వస్త్రదానం



కోవూరు, (చైతన్యరథం): ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు ఆర్భాటాలకు దూరంగా, ఆప్యాయతానురాగాల మధ్య ఘనంగా నిరాడంబరంగా జరిగాయి. తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ హైదరాబాద్‌లోని హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటులు నందమూరి బాలకృష్ణ కుటుంబానికి చెందిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో సిబ్బందికి వస్త్ర దానం చేశారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు బసవతారకం దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నిత్యం క్యాన్సర్ పేషంట్లకు అలుపెరగకుండా ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి వస్త్ర దానం చేసి తన సేవా నిరతి చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా సిబ్బందికి వస్త్ర దానం చేయడం ఆనందంగా ఉందని వెల్లడించారు. హాస్పిటల్‌లో పర్యటించి అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఎంతో ఉన్నత ఆశయంతో బాలకృష్ణ గారు ఈ హాస్పిటల్ ను తీర్చిదిద్దారని చెప్పారు. అంతకుముందు జూబ్లీహిల్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారి ఆశీస్సులు అందుకున్నారు. షిరిడి సాయినాధుని దర్శించుకుని వేద ఆశీర్వాదం తీసుకున్నారు.

# పొగాకు పంట కొనుగోలు ఖాయం

ర్శి, (చైతన్యరదం:) ద ర్శిమండ ల, బుట్టు వారి పల్లె గ్రామంలో బేర్నీపుగాకు కదు న్నవి వా ళలతో ద్శరి తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఏడాది పొగాకు పంట దిగుబడి, పెట్టుబ ులు ,తె ు ళ్లు తదితరం అశా లైం మహిళా రైతులతో మాట్లాడా ు. పొగాకు పంట కొనుగోలు చేసేందుకు కూటమి ప్ర త్వం అండగా ఉంటుందని డాక్టం లక్ష్మ ఈ ప చ్చి ఇచ్చార ు. పొగాక ు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేరు డ ం తగిన మద్దతు ధర అందించడం కూటమి ప్ర ం త్వ ధ్య తీ క ం టుం ని ఆమె వివరించారు. గత ఏడాది కూడా పొగాకు కొనుగోలు చేయని సందర్భంలో స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి గౌరవనీయులు అచ్చం నాయుడు జిల్లాకు వచ్చి రైతుల బాధలు తెలుసుకొని టొబాకో కంపెనీలతో మాట్లాడి రైత ు ల సమస్యలు రిష్కరిం చి రు తి ఆవె ం గుర్తు చేశారు. డాక్టర్ లక్ష్మి మహిళలతో లిపిగా మాట్ల డు తూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న పదకాలు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ ిలిదర్లు , అన్న దాత సుఖీభవ, ఎన్టీఆర్ రోసా పిన్షన్లు వస్తున్నాయా అని తెలుసుకుంటూ, వారి బాధలు తెలుసుకుంటూ మాట్లా డం ప ారం ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడి




కందుకూరు, (చైతన్యరథం): తాను ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో కీలకపాత్ర వహించిన ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇమామ్, మోసాన్‌లకు 90 కోట్ల రూపాయల గౌరవ వేతనం విడుదల చేసిన నేపథ్యంలో, కందుకూరు నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు, మత పెద్దలు ఎమ్మెల్యే నాగేశ్వరరావును స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇమామ్, మోసామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చే కార్యక్రమాన్ని 2014లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమల్లోకి తెచ్చారని గుర్తు చేశారు. కందుకూరులో తాను విజయం సాధించడంలో మైనార్టీ సోదరులందరూ ఎంతో కష్టపడ్డారని, వారిని తాను ఎప్పుడు మరచిపోనని ఎమ్మెల్యే అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏ ముస్లిం సోదరుడు వచ్చినా, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం సిఫార్సు చేస్తున్నారని చెప్పారు, పట్టణంలోని కోటకట్ట వీధిలో ఖబరస్తాన్ అభివృద్ధికి రూ. 25 లక్షలతో త్వరలో పనులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చాక సుందరయ్య నగర్‌లో ఇంటింటికీ తాగునీటి కొళాయి ఏర్పాటు చేశామన్నారు. అన్ని వీధులు సీసీ రోడ్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేశామని ఎమ్మెల్యే చెప్పారు. లింగసముద్రం మండలం పెదపవనిలో ముస్లిం మైనార్టీలకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైతే, స్థానిక ముస్లిం సోదరుల అవసరాల మేరకు ఆ స్థలాన్ని సర్వే చేసి చుట్టూ ఫెన్సింగ్ వేయించామని చెప్పారు. కందుకూరు పట్టణంలో ముస్లిం జనాభా దామాషా ప్రకారం రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ సీట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, పార్టీ నాయకులు షేక్ రూబీ, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, ముస్లిం మైనార్టీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ నశీర్, షేక్ ఖాదర్బాషా, జియావుద్దీన్, సయ్యద్ మూస, సయ్యద్ అస్మతుల్లా, షేక్ సలీం, షేక్ గౌస్ బాషా, సయ్యద్ ముస్తాక్, షేక్ సుభాని, గౌస్ బాషా, భాష, ఖుదుస్, సయ్యద్ జమీర్, హాఫీజ్,నాయబ్ రసూల్,షేక్ నజీర్ భాష, కాలేశా, షేక్ రఫీ, షేక్ వలిభాష, ఆరిఫ్, రహమతుల్లా, అన్ని మసీదుల అధ్యక్షులు ఇమామ్, మౌజన్ పాల్గొన్నారు.



## పుట్టపర్తి విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

**భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలలో పాల్గొననున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా, పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్‌కు కూటమి ప్రజాప్రతినిధులతో కలసి ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి**





## పౌరులు సహకరిస్తే నగరాభివృద్ధి సాధన సులభం

కర్నూలు, (చైతన్యరథం): పౌరులు సహకరిస్తే నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది, అభివృద్ధి సాధించడం సాధ్యమని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం కార్యాలయంలో అన్ని విభాగాల అధికారలుతో సమీక్ష నిర్వహించారు. రహదారులపై పశువుల సంచారం నియంత్రించడం, ఖాళీ స్థలాలను అపరిశుభ్రంగా ఉంచిన యజమాను లపై చర్యలు తీసుకుంటామన్నారు. పశువులను రహదారులపై వదిలితే గోశాలకు తరలించి, వారం లోపు జరిమానా చెరెల్లించి తీసుకోకపోతే యాజమాన్య హక్కులు రద్దవుతాయని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలను మూడు రోజుల్లో యజమానులు స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోకపోతే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు కుక్కల బెడద నివారణకు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ఫంక్షన్ హాల్స్, జనసమూహం చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులు మిగిలిన ఆహారాన్ని బహిరంగ ప్రదేశాల్లో పారవేయడంతో కుక్కల బెడద ఎక్కువైందన్నారు. 119 రకాల నగర పాలక సేవలు పొందే దుకు పురమిత్ర యాప్‌ను తప్పనిసరిగ్గా డౌన్‌లోడ్ చేసుకుని సమస్యలను వెంటనే తెలియజేయాలని కోరారు. అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవి.కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డా.నాగశివప్రసాద్, ఇంచార్జి ఎస్‌ఈ శేషసాయి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డీసీపీ వెంకటరమణ పాల్గొన్నారు

## మళ్లీ తరుముకొస్తున్న తుపాను

అమరావతి, (చైతన్యరథం): ( మలక్కా- దక్షిణ అండమాన్ సముద్రం మధ్య అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి ఈ నెల 24న ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాయుగుండం మరింత బలపడే సూచనలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. 48 గంటల్లో రాయలసీమ, దక్షిణకోస్తాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప, జిల్లాల్లో తేలికపాటి వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.



## కోలాహలంగా పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

తిరుపతి, (చైతన్యరథం): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సర్వభూపాల వాహన సేవలో చండ మేళం, కంసాలే, బిహు, కంజీరా నృత్యాలు, కోలాటాల ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 16 కళాబృందాలు 300 మంది కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. కర్ణాటక తిరుచూరుకు చెందిన నాన మిత్ర చండీమేళం బృందంలో మొత్తం 12 మంది కళాకారులు ఉన్నారు. వీరు డ్రమ్స్, తాళాలు లయబద్ధంగా వాయిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేశారు. అదేవిధంగా రాజమండ్రికి చెందిన కుమారి రాణి బృందంలోని 30 మంది యువతులు కేరళ డ్రమ్స్ భక్తులను అలరించారు.





## తిరుమల శ్రీవారి దర్శనానికి పెరిగిన రద్దీ



### భారీగా బారులు తీరిన వాహనాలు

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతిలోని అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద తిరుమలకు వెళ్లే వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగింది. శని, ఆదివారాలు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమల శ్రీవారి దర్శనానికి చేరుకుంటున్నారు. వాహనాల తనిఖీ ఆలస్యం కావడంతో భారీగా వాహనాలు బారులు తీరాయి. అదేవిధంగా శ్రీవారి మెట్టు. అలిపిరి నడక మార్గంలో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వేకువజామున 5 గంటల నుంచి నడకదారి మార్గాల్లో భక్తుల తాకిడి పెరిగింది. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, అలిపిరి భూదేవీ కాంప్లెక్స్ వద్ద సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు ఉదయం నుంచే క్యూ లైన్లలో వేచి ఉన్నారు. దాదాపు 30 వేల మందికి పైగా భక్తులు టోకెన్ల కోసం వేచి ఉన్నారు.

## సొంతనిధులతో సామాజికాభివృద్ధి

### ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి కితాబులతో పుట్టిన రోజు శుభాకాంక్షలు

కోవూరు, (చైతన్యరథం): కోవూరు ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన సందర్భంగా నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రశాంతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సహకారంతో కోవూరు ప్రశాంతి రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృధి చేస్తున్నారని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి సహకారంతో ప్రభుత్వ నిధులతో పాటు స్వంత నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలలోకి రాక మునుపే వీపీఆర్ సహకారంతో పెద్ద ఎత్తున ధార్మిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి కోవూరు చరిత్రలో ఎన్నడూలేని మెజారిటీతో శాసనసభకు ఎన్నికయ్యారన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికయిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి సహకారంతో నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు, తన సొంత నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి సేవా కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. రైతాంగ కోసం తన సొంత నిధులతో రెండు మిషన్లు కొనుగోలు చేసి నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాలువల్లో పూడిక తీయించారన్నారు. నియోజకవర్గ మహిళకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించి అవసరమైన వారికి వైద్యం చేయించారన్నారు.. అనేక మందిని క్యాన్సర్ బారిన పడకుండా కాపాడారన్నారు. నియోజకవర్గంలోని పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి తగిన సహాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పనబాక భూలక్ష్మి, రమణా రెడ్డి, శ్రీదేవి, పోల్ శెట్టి, దోర్నాల హరిబాబు, అమృల్లా, డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు, రసూల్, దర్శి హరికృష్ణ, ఉప్పు భాస్కర్, కంచి జ్ఞానేంద్ర, నన్నే సాహెబ్,అశం సురేష్, కృష్ణ,కోవూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పంతంగి రామారావు, ఇంటూరి విజయ్, కలికి సత్యనారాయణ రెడ్డి, ఇందుపూరు మురళీ కృష్ణ రెడ్డి, బుదవరపు శివకుమార్, గోపాల్, మహమాద్,వావిళ్ళ భాస్కర్, సప్పరం వెంకటేశ్వర్లు, వహీద్, కాకి భగవాన్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# కన్నతండ్రి కళ్లెదుటే కనుమరుగైన వీరజవాన్

## దుబాయి ఎయిర్ షోలో భారతీయ సైనిక కుటుంబ విషాద గాథ



భారత వైమానిక దళానికి చెందిన తేజస్ యుద్ధవిమానం దుబాయ్ ఎయిర్ షోలో కూలిపోవడంతో వింగ్ కమాండర్ నమాంశ్ శ్యాల్ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కుమారుడు పాల్గొన్న ఎయిర్ షోలను సమాంశ్ తండ్రి ఆసక్తిగా చూస్తున్న సమయంలో ఈ షాకింగ్ ఘటన జరిగింది. ఆ దృశ్యాల ద్వారానే కుమారుడి మరణవార్తను తెలుసుకొని ఆ తండ్రి హతాశులయ్యారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, సమాంశ్ తండ్రి జగన్నాథ్ స్యాల్ హిమాచల్ ప్రదేశ్ కాంగ్రా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. నమాంశ్ దుబాయ్ ఎయిర్‌షోలో తేజస్ యుద్ధవిమానాన్ని నడుపుతుండటంతో ఆ దృశ్యాలను యూట్యూబ్లో చూస్తున్నారు. అప్పుడే విమానం కుప్పకూలిపోవడం ఆయన కంటపడింది. దాంతో వెంటనే తన కోడలికి ఫోన్ చేశారు. ఆమె కూడా వైమానికదళంలో వింగ్ కమాండర్‌గా ఉన్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే కొందరు అధికారులు జగన్నాథ్ ఇంటికి వచ్చారు. దాంతో తన కుమారుడికి ఏదో చెడు జరిగిందని ఆయన మనసు కీడు శంకించింది. కానీ, అప్పటికే అంతా జరిగిపోయిందని ఆయన కన్నీరుమున్నీరయ్యారు. కుమారుడి మృతదేహం భారత్ ఎప్పుడు తీసుకువస్తారనే దానిపై ఆ అధికారులు స్పష్టత ఇవ్వలేదని, అక్కడ అధికారిక ప్రక్రియలు పూర్తిచేసేందుకు రెండురోజుల సమయం పట్టొచ్చన్నారని ఆయన మీడియాతో మాట్లాడుతూ విలపించారు.ఎయిర్ షోలో తన విన్యాసాలను టీవీ, యూట్యూబ్లో చూడమని వెళ్లేముందు నమాంశ్ చెప్పాడని గుర్తు చేసుకున్నారు. "నమాశ్ తెలివైన విద్యార్థి. తన ఆలోచనలు ఎప్పుడూ గొప్పగా ఉండేవి. హిమాచల్‌ప్రదేశ్ ఎన్డీఏ పరీక్షలను క్లియర్ చేసి, విధుల్లో చేరాడు" అని జగన్నాథ్ మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం నమాంశ్ భార్య కోల్కతాలో శిక్షణ పొందుతున్నారు. శుక్రవారం దుబాయ్ ఎయిర్షోలో నేల నుంచి తక్కువ ఎత్తులో విన్యాసాలు చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. తేజస్ ఫైటర్ జెట్ ఆకస్మాత్తుగా ఆకాశం నుంచి కిందకి జారిపోతూ సెకన్ల వ్యవధిలోనే దుబాయ్ వరల్డ్ సెంటర్లోని మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నేలను ఢీ కొట్టి పేలిపోయింది. దీంతో భారీగా మంటలు చెలరేగాయి. స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ రూపొందించిన తేజస్ కూలిపోవడం ఇది రెండోసారి. గత ఏడాది మార్చి 12న రాజస్థాన్లోని పోఖ్రాన్లో 'భారత్ శక్తి' విన్యాసాలు జరిగే సమయంలో తొలిసారిగా ఈ జెట్ ప్రమాదానికి గురైంది.




# చిరుతను తరిమిన ధీరబాలుడు

**వెనుకనుండి బ్యాగ్‌పై పంజా విసరడంతో విద్యార్థికి తప్పిన ప్రమాదం**

**అప్రమత్తమై రాళ్లతో కొడుతూ కేకలు.. గ్రామస్తులతో కలిసి చితక్కొట్టుడు**

చిరుత తమపై దాడి చేసినా భయపడకుండా పదకొండేళ్ల విద్యార్థి దానిని తరిమి కొట్టిన ఘటన మహారాష్ట్రలోని పాల్ఘర్ చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పాల్ఘర్ జిల్లాలోని కాంచడ్ ప్రాంతంలో పాఠశాల నుంచి తిరిగి వస్తుండగా పదకొండేళ్ల కువారా అనే బాలుడిపై చిరుతపులి వెనుక నుంచి దాడి చేసింది. తాను చేసుకున్న బ్యాగ్‌పై చిరుత పంజా విసిరిన వెంటనే అప్రమత్తమైన బాలుడు గట్టిగా కేకలు వేస్తూ, తన స్నేహితుడితో కలిసి ఆ జంతువుపై రాళ్లు విసిరాడు. విద్యార్థుల కేకలు విని సమీపంలో ఉన్న ప్రజలు కర్రలు, రాళ్లతో పరిగెత్తి రావడంతో చిరుత పులి సమీపంలోని అడవిలోకి పారిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చిరుతపులిని గుర్తించడానికి కెమెరా ట్రాప్లను, థర్మల్ డ్రోన్లను ఉపయోగిస్తున్నామని, బోన్లు ఏర్పాటుచేశామని ఫారెస్ట్ డివిజన్ అధికారి పేర్కొన్నారు. కువాడా చేతికి గాయం కావడంతో ఆస్పత్రికి తరలించామన్నారు. చిరుత దాడి చేసినప్పుడు భయపడకుండా ధైర్యం, సమయస్ఫూర్తితో దానిని తరిమికొట్టిన కువారాను అటవీశాఖ అధికారులు అభినందించారు. దాడి సమయంలో విద్యార్థి స్కూల్ బ్యాగ్ వేసుకొని ఉండడం వల్ల పెను ప్రమాదమే తప్పిందని అన్నారు. అడవి జంతువుల దాడిలో ప్రాణనష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిరుతపులి సంచారం ఉన్న ప్రాంతాల్లోని పాఠశాలలను సాయంత్రం 4 గంటలకు మూసివేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు.

# మళ్లీ మెరిసిన మెలోడీ మైత్రీ బంధం



భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోని మంచి స్నేహితులు. అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఆయా సందర్భాలకు సంబంధించిన దృశ్యాలు 'మెలోడీ' పేరుతో నెట్టింట తెగ వైరల్ అవుతుంటాయి. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జీ20 దేశాల 20వ శిఖరాగ్ర సదస్సుకు ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు. సమావేశంలో పాల్గొనడానికి ముందు మోదీ, మెలోని ఎదురుపడడంతో వారు చిరనవ్వులు చిందిస్తూ, ఆత్మీయంగా పలకరించుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి..2023 డిసెంబరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్28' సదస్సు సందర్భంగా మొదటిసారి మోదీ, మెలోనీ సెల్ఫీ వైరల్ అయిన సంగతి తెలిసిందే. మోదీతో తీసుకున్న స్వీయ చిత్రాన్ని మెలోనీ ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్ ట్యాగ్‌ను జతచేశారు. అప్పటి నుంచి ఈ పదం ట్రెండ్ అయ్యింది. గతేడాది ఇటలీలో జరిగిన సదస్సులోనూ మెలోని మోదీతో తీసుకున్న సెల్ఫీని షేర్ చేశారు. సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చేతులు జోడించి మోదీకి నమస్కరిస్తూ స్వాగతం పలికారు. జీ7 సదస్సులో భాగంగా ప్రధాని మోదీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు.

# అదీ ప్రజాస్వామ్యమంటే : స్వపక్షీయులకు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ చురక



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, న్యూయార్క్ మేయర్ జోహన్ మమ్దానీ ఇటీవల భేటీ అయ్యారు. వీరి మధ్య జరిగిన ఈ స్నేహపూర్వక సమావేశంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ 'ఎక్స్'లో ఆసక్తికర పోస్ట్ చేశారు. ఎన్నికల సమయంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నప్పటికీ, తర్వాత ఇద్దరు నేతలు సామరస్యంగా కలవడంపై అభినందనలు తెలిపారు. వారి భేటీకి సంబంధించిన వీడియోను షేర్ చేశారు. "ప్రజాస్వామ్యం అంటే ఇలా పనిచేయాలి. ఎన్నికల్లో మీ సిద్ధాంతం, భావజాలం కోసం ఎంతవరకైనా పోరాడాలి. కానీ ప్రజలు తీర్పు చెప్పిన తర్వాత దేశ ప్రయోజనాల కోసం ఒకరికొకరు సహకరించుకోవాలి. ఇలాంటి స్ఫూర్తిని భారతదేశంలో కూడా చూడాలని కోరుకుంటున్నాను. ఈ విషయంలో నా వంతు కృషి చేయడానికి ప్రయత్నిస్తున్నాను" అని థరూర్ రాసుకొచ్చారు. దేశంలో వివిధ పార్టీల మధ్య సహకారం లేకపోవడాన్ని పరోక్షంగా విమర్శించేందుకే థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఈ వ్యాఖ్యను సొంత పార్టీ కాంగ్రెస్ వైఖరిని ఉద్దేశించి చేసిన పరోక్ష విమర్శగా భాజపా నాయకులు పేర్కొన్నారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, గాంధీ కుటుంబం కోసం కాకుండా దేశం కోసం పనిచేయాలని థరూర్ పరోక్షంగా కాంగ్రెస్ నాయకులకు చురకలంటించారని వ్యాఖ్యానించారు.

# అవును.. పేలుళ్లకు ప్లాన్ చేశాం!



ఢిల్లీ పేలుడు ఘటనలో ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సమయంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది జైషే ఉగ్రసంస్థతో సంబంధాలున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ దేశవ్యాప్తంగా దాడులకు కుట్ర పన్నడం నిజమేనని సమాచారం. 2023లో ఈ ప్రణాళిక వేసినట్లు బాంబు పేలుడు అనుమానితుడు విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు దర్యాప్త వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయు మీడియా కథనాలు వెల్లడించాయి.

**ఢిల్లీ పేలుళ్ల ఘటనపై విచారణలో వెల్లడించిన ఉగ్ర డాక్టర్ ముజమ్మిల్**

ఢిల్లీ పేలుడులో చనిపోయిన సూసైడ్ బాంబర్‌ను ఉమర్ నబీగా గుర్తించిన సంగతి తెలిసిందే. అతడితో సంబంధాలున్న పలువురు అనుమానితులను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్త దాడుల కోసం రెండు సంవత్సరాలుగా సిద్ధం అవుతున్నానని, పేలుడు పదార్థాలు, రిమోట్లు, బాంబు తయారీ పదార్థాలను సేకరిస్తున్నానని అనుమానితుల్లో ఒకడైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్, జాతీయ దర్యాప్తు సంస్థ విచారణలో అంగీకరించినట్లు సమాచారం, యూరియా, ఆమ్మోనియా నైట్రేట్ ను కొనుగోలు చేయడం తనకు అప్పగించిన పనని చెప్పినట్లు తెలుస్తోంది. "హరియాణాలోని గురుగ్రామ్, నూహ్ నుంచి రూ. 3లక్షలు పెట్టి, 26 క్వింటాళ్ల ఎన్పీకే ఫెర్టిలైజర్‌ను ముజమ్మిల్ కొనుగోలు చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీదాబాద్‌లోని రెండు వేర్వేరు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఈ రసాయనాలను నిల్వ చేసేందుకు ఒక డీప్ ఫ్రీజర్ ను అమర్చుకున్నాడు. ఈ ఫెర్టిలైజర్‌ను పేలుడు పదార్థాల్లో వాడేలా ప్రాసెస్ చేయడం, ఇతర రసాయనాలను సమకూర్చడం బాంబర్ ఉమర్ పనీ" అని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఢిల్లీ పేలుళ్ల కుట్రకు ఉగ్ర అనుమానితులే నిధులు సమకూర్చారని, పేలుడు పదార్థాల కొనుగోలుకు రూ.28 లక్షలు సేకరించారని సదరు వర్గాలు వెల్లడించాయి. ఆ మొత్తాన్ని బాంబర్ ఉమర్ ఇచ్చారని అతడు కూడా స్వయంగా రూ. 2లక్షలు ఇచ్చాడని పేర్కొన్నాయి. ఇక అల్-ఫలా విశ్వవిద్యాలయంలో డబ్బు విషయంలో ఉమర్, ముజమ్మిల్ మధ్య గొడవ జరిగిందట. దాని తర్వాత తన రెడ్ ఎకోస్పోర్ట్ కారును ముజమ్మి ఉమర్ ఇచ్చాడని తెలిపాయి. దర్యాప్తులో భాగంగా ఆ - కారును ఫరీదాబాద్లో గుర్తించిన సంగతి తెలిసిందే. తాను రూ.6.5 లక్షలు పెట్టి ఏకే-47 రైఫిల్ కొన్నట్లు కూడా ముజమ్మిల్ అంగీకరించాడు. దానిని కశ్మీర్కు చెందిన మరో డాక్టర్ ఆదీల్ రాకర్ లాకర్ నుంచి స్వాధీనం చేసుకున్నారు. తన హ్యాండర్ పేరు మన్సూర్ అని, ఉమర్ హ్యాండ్లర్ పేరు హాషీమ్ అని, ఆ ఇద్దరు హ్యాండర్లు ఇబ్రహీం అనే వ్యక్తి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తారని ఉగ్ర డాక్టర్ అంగీకరించినట్లు సమాచారం. ముజమ్మిల్ ఆదీల్ ముజఫర్ ఉకాసా ఆదేశాల మేరకు తుర్కియేలో పర్యటించారు. ఉకాసాకు తెహ్రీకి తాలిబన్, పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయి. ముజమ్మిల్, ఉకాసా, టెలిగ్రామ్ ద్వారా సంభాషించుకునేవారు. అయితే ఉకాసా హ్యాండర్ గురించి ముజమ్మిల్ అడగ్గానే వారి సంబంధం తెగిపోయిందని సమాచారం. కాగా విచారణలో భాగంగా వెల్లడవుతోన్న విషయాలన్నీ దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్రను తెలియజేస్తున్నాయని దర్యాప్త అధికారులు విశ్వసిస్తున్నట్లు సమాచారం.

# నోబెల్ గ్రహీతకు అవార్డు చిక్కులు

**- దేశం దాటి వెళితే నేరస్థురాలిగా ప్రకటిస్తామని వెనుజువెలా ప్రకటన**

ఈ ఏడాది ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనా మచాడో)ను వరించిన విషయం తెలిసిందే. డిసెంబర్ 10న నార్వే రాజధాని ఓస్లోలో నోబెల్ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది. అయితే ఈ అవార్డును అందుకునే విషయంలో మరియానా చిక్కులు ఎదురవుతున్నాయి. అజ్ఞాతంలో ఉన్న ఆమె నోబెల్ బహుమతి స్వీకరించానికి దేశం దాటి బయటకు వెళ్తే పరారీలో ఉన్న నేరస్థురాలిగా ప్రకటిస్తామని వెనెజు వెలా అటార్నీ జనరల్ వెల్లడించారు. మరియాపై కుట్రలు, విద్వేషాన్ని ప్రేరేపించడం, ఉగ్రవాదం వంటి ఆరోపణలు, పలు కేసులు ఉండడంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

కరేబియన్ సహా చుట్టుపక్కల ఉన్న సముద్రాలపై అమెరికా సైనిక దళాల మోహరింపునకు మద్దతు ఇచ్చినందుకు మరియాపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు అటార్నీ జనరల్ తన నివేదికలో తెలిపారు. అందుకే ఆమె దేశం దాటి వెళ్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో వచ్చే నెలలో నోబెల్ పురస్కారాన్ని తీసుకునేందుకు మరియా వెళ్లకపోవచ్చని సమాచారం. వెనెజువెలా ముఠాల నుంచి మాదకద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. ఈ ముఠాలతో వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ కార్యవర్గం ఇప్పటికే తీవ్ర ఆరోపణలు చేసింది. దీంతో ఆ ముఠాలను అంతం చేసేందుకు సైనిక దళాలను రంగంలోకి దింపారు. అగ్రరాజ్యం చేపట్టిన



ఈ చర్యలకు మరియా మద్దతివ్వడాన్ని అక్కడి ప్రభుత్వం విమర్శిస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ప్రకటన వెలువడింది. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మరియా కొరీనాకు నోబెల్ శాంతి పురస్కారం ఇస్తున్నట్లు నార్వే కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో ఆమె ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. ఏడాదిగా అజ్ఞాతంలోనే ఉంటున్నారని పేర్కొంది. తనను నోబెల్‌కు ఎంపిక చేయడంపై మరియా సోషల్ మీడియా వేదికగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతో పాటు తమ పోరాటానికి నిర్ణయాత్మక మద్దతు ఇస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు.



## బ్రెజిల్ మాజీ అధ్యక్షుడి అరెస్ట్

బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో అరెస్టయ్యారు. తిరుగుబాటు కుట్ర చేశారన్న అభియోగాలపై ఇప్పటికే ఆయనకు 27 సంవత్సరాలు శిక్ష పడగా.. మరికొన్ని రోజుల్లోనే జైలుకు వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ముందస్తుగా ఆయన్ను ఫెడరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఉదయం అరెస్టు చేశారని, రాజధాని బ్రెసిలియాలోని పోలీసు కేంద్ర కార్యాలయానికి తరలించినట్లు బోల్సొనారో ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ఇదే అంశంపై ఫెడరల్ పోలీసులు స్పందిస్తూ... సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకు న్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2019 నుంచి 2022 వరకు బ్రెజిల్ అధ్యక్షుడిగా ఉన్న బోల్సొనారో.. 2022 ఎన్నికల్లో ఓడిపోయారు. అయినప్పటికీ ఫలితాలను అంగీకరించేందుకు నిరాకరించారు. ఆ సమయంలో వేల సంఖ్యలో ఆయన మద్దతు దారులు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. పదవిలో కొనసాగేలా తిరుగుబాటు కుట్రకు బోల్సొనారో ప్రణాళికలు రచించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు.. మాజీ అధ్యక్షుడికి 27 ఏళ్ల శిక్ష విధిస్తూ ఈ సెప్టెంబర్ లో తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో కేసు విచారణ సమయం నుంచే (ఆగస్టు) బోల్సొనారో గృహ నిర్బంధంలో ఉన్నారు. న్యాయస్థానం విధించిన శిక్షపై అప్పీలుకు వెళ్లగా అక్కడ చుక్కెదురయ్యింది. జైలుకెళ్తే తీవ్ర ఇబ్బందులు ఉంటాయని, ఆయన ప్రాణాలకు ముప్పు ఉందని మాజీ అధ్యక్షుడి తరపు న్యాయవాదులు వాదించారు. ఆయన ఆరోగ్యం క్షీణించిందని, గృహనిర్బంధంలోనే ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఉపశమనం లభించలేదు.

### చైనాలో పెరిగిన పెళ్లిళ్ల సంఖ్య..

జనాభా తగ్గిపోతుండటంతో వణికిపోతున్న చైనా ప్రభుత్వానికి చాలా కాలం తరువాత ఓ గుడ్ న్యూస్ లభించింది. దేశంలో పెళ్లిళ్ల సంఖ్య పెరగడంతో ప్రభుత్వ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. చైనాలో ఈ ఏడాది తొలి మూడు త్రైమాసికాల్లో 5.2 మిలియన్ పెళ్లిళ్లు జరిగాయి. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 4 లక్షల మేర అధికంగా వివాహాలు నమోదయ్యాయి. ప్రభుత్వం తీసుకున్న ఒకే ఒక చర్యతో తక్షణ ఫలితం కనిపించిందని నిపుణులు చెబుతున్నారు. ప్రజలు తమ స్వస్థలంలోనే కాకుండా ఎక్కడైనా తమ వివాహాలను రిజిస్టర్ చేసుకునేలా నిబంధనలను సడలించడంతో యువతకు పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్లు ఈజీగా మారాయి. ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లే వారికి నిబంధనల సడ లింపుతో పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వ పరమైన అడ్డంకులు తొలగిపోయాయి. తక్షణ మార్పు కనిపించింది. అయితే, పెళ్లి, పిల్లల్ని కనడం వంటి అంశాల్లో చైనా యువత తీరు ఇంకా మారలేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం నిబంధనలను సడలించడంతోనే పెళ్లిళ్ల సంఖ్య పెరిగిందని విశ్లేషకులు అంటున్నారు. సంప్రదాయక పద్ధతులపై యువత అభిప్రాయాల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేస్తున్నారు.

నానాటికీ పడిపోతున్న జనాభాతో చైనా ప్రభుత్వం ఇక్కట్లను ఎదుర్కొంటోంది. ప్రస్తుతం అక్కడి మహిళల సగటు సంతానోత్పత్తి రేటు 1 కంటే తక్కువగా ఉంది. జనాభా స్థిరంగా ఉండాలంటే 2.1 రేటు అవసరం. పరిస్థితి ఇదే రీతిలో కొనసాగితే 2100 సంవత్సరం చైనా జనాభా ప్రస్తుతమున్న 1.4 బిలియన్‌ల నుంచి 653 మిలియన్‌లకు పడిపోయే అవకాశం ఉంది. జనాభాలో వృద్ధుల సంఖ్య పెరిగి ప్రజారోగ్య వ్యవస్థపై, ప్రభుత్వం ఖజానాపై భారం పెరుగుతుంది. దీర్ఘకాలిక ఆర్థిక ప్రగతి కుంటుపడుతుంది. దీంతో, యువతను పిల్లల్ని కనేలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రకరకాల చర్యలు చేపడుతోంది. మహిళలకు ఆర్థిక ప్రయోజనాలను కూడా అందిస్తోంది.

## నైజీరియాలో 300 మంది విద్యార్థుల కిడ్నాప్

ఆఫ్రికా దేశం నైజీరియాలో సాయుధ దుండగులు బడి పిల్లల అపహరణకు తెగబడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కిడ్నాప్ అయిన విద్యార్థుల సంఖ్య 300 దాటినట్లు 'క్రిస్టియన్ అసోసియేషన్ ఆఫ్ నైజీరియా' వెల్లడించింది. 12 మంది ఉపాధ్యాయులనూ సాయుధులు అపహరించిట్లు తెలిపింది. డెన్నీ రాష్ట్రంలో 25 మంది పాఠశాల విద్యార్థినుల్ని కిడ్నాప్ చేసి వారం రోజులు గడవక ముందే ఈ ఘటన జరిగింది. నైజర్ రాష్ట్రంలోని సెయింట్ మేరీస్ కేథటర్ గురుకుల పాఠశాలపై గుర్తుతెలియని సాయుధులు శుక్రవారం తెల్లవారుజామున దాడిచేశారు. తొలుత 32, ఆ తర్వాత కెన్ మంది వరకు విద్యార్థులు అపహరణకు గురైనట్లు వార్తలు వచ్చాయి. అయితే, స్కూల్లో తనిఖీలు, విద్యార్థుల లెక్కింపు అనంతరం ఈ సంఖ్య 333కు పెరిగినట్లు సీఏఎన్ ప్రతినిధి తెలిపారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తున్నట్లు ఇంకా ఏ సంస్థ ప్రకటించలేదు. పిల్లలను రక్షించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. ఈ ప్రాంతంలోని పాఠశాలలను భద్రత కారణాల దృష్ట్యా తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, స్కూలు తెరిచారని ప్రభుత్వం చేసిన వాదనలను సీఏఎన్ కొట్టి పారేసింది. నైజీరియాలో క్రైస్తవులకు వ్యతిరేకంగా సాగుతున్న మారణహోమాన్ని నిలిపేందుకు సైనిక చర్యకూ. వెనకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో ఈ ఘటనలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గతంలో నూ ఆయా ఘటనల్లో వందలాది మంది పిల్లలు ఆపహరణకు గురయ్యారు.



**స్కూల్ పిల్లలే లక్ష్యం. ఎందుకంటే.!**

– పాఠశాలలను సాయుధ మూకలు 'వ్యూహాత్మక లక్ష్యాలు'గా చూస్తున్నాయని విశ్లేషకులు. చెబుతున్నారు. ఇటువంటి కిడ్నాప్‌లు దేశంతో పాటు ప్రపంచ దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తుంటాయి. తద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టి చర్చలకు పిలిచేందుకు, డబ్బును రాబట్టేందుడు ఒత్తిడి తీసుకొస్తాయని తెలిపారు.

– పాఠశాలలు, ముఖ్యంగా బోర్డింగ్ స్కూళ్లలో పెద్దసంఖ్యలో విద్యార్థులు ఒకేచోట ఉండటం, వారిని విడిపించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు, తల్లిదండ్రులు ఎలాగైనా ముందుకొస్తారనే భావన సాయుధ మూకల్లో నెలకొన్నట్లు అంచనా.

ఆ బోకో హరామ్ వంటి జిహాదీ గ్రూపులు పాశ్చాత్య విద్యను వ్యతిరేకిస్తుంటాయి. బడి పిల్లలను, ముఖ్యంగా బాలికలను అపహరించడం ద్వారా ఈ సందేశాన్ని దాటిచెప్పాలని కఠినమైన ఇస్లామిక్ చట్టాలను అమలుపర్చాలని చూస్తుంటాయి. తమ మూడట్లో బలవంతంగా చేర్చుకునేందుకు యత్నిస్తాయి.

అనేక పాఠశాలలు, ముఖ్యంగా ఉత్తర నైజీరియాలోని స్కూళ్లు మారుమూల ప్రాంతాల్లో ఉంటాయి. అక్కడ భద్రత అంతంత మాత్రమే. సాయుధులు దీన్ని అవకాశంగా తీసుకుంటున్నారు. రాత్రిపూట దాడులు చేస్తుంటారు. దేశంలోని 10 సమస్యాత్మక ప్రాంతాల్లో 37, పాఠశాలల్లో మాత్రమే ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఉన్నట్లు 'యునిసెఫ్ తెలిపింది.

2013 ప్రకారం నైజీరియా జనాభా 22 కోట్లు. ఇందులో ముస్లింలు, క్రిస్టియన్లు దాదాపు సమానంగా ఉన్నారు. బోకో హరామ్ అనే ఉగ్రవాద సమూహం నుంచి దేశం చాలా కాలంగా అభద్రతను ఎదుర్కొంటోంది. నైజీరియాలో దాడులకు వివిధ కారణాలున్నాయి. క్రైస్తవులు, ముస్లింలు ఇద్దరినీ లక్ష్యంగా చేసుకొని మతపరంగా ప్రేరేపించిన దాడులు క్షీణిస్తున్న వనరులపై రైతులు పశువుల కాపరుల మధ్య ఘర్షణలు, మతపరమైన పోటీలు, జాతి ఘర్షణలు అందులో భాగం. 2020లో అమెరికా తొలిసారిగా నైజీరియాను ప్రత్యేక ఆందోళనకరమైన దేశాల జాబితాలో చేర్చింది.

## ప్రమాదపుటంచుల్లో జీ 20: మేక్రాన్

దక్షిణాఫ్రికా జోహనస్ బర్గ్ వేదికగా జరుగుతోన్న జీ-20 సదస్సులో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయల్ మేక్రాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సంక్షోభాలను పరిష్కరించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కూటమి ఉనికి ప్రమాదంలో ఉందన్నారు. జీ-20 సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూరంగా ఉండటాన్ని మేక్రాన్ ప్రస్తావించారు. ప్రధాన సంక్షోభాలను పరిష్కరించేందుకు కలిసికట్టుగా పోరాడటంలో కూటమి ఇబ్బంది. పడుతోందన్నారు. ఉక్రెయిన్ ప్రజల సార్వభౌమత్వాన్ని గౌరవించకుండా అక్కడ శాంతి సాధ్యం కాదని మేక్రాన్ పేర్కొన్నారు. మానవతా చట్టం, ప్రాదేశిక సమగ్రత విషయంలో ఏకాభిప్రాయాన్ని తెచ్చేందుకు జీ-20 పోరాడుతోందన్నారు. కొన్ని ప్రాధామ్యాలపై సమష్టిగా కృషి చేయకుంటే జీ20 ప్రమాదంలో పడుతుందని ప్రపంచ నేతలు గుర్తించాలన్నారు. గతంలోనూ ఇటువంటి వ్యాఖ్యలు




చేసిన మేక్రాన్.. 'నాటో కూటమి బ్రెయిన్ డెడ్ అయ్యిందంటూ ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు ముందు ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే.

**అమెరికా హెచ్చరించినా ఉమ్మడి ప్రకటన**

దక్షిణాఫ్రికాలో ప్రారంభమైన జీ-20 సదస్సు ఓ ఉమ్మడి ప్రకటనను ఆమోదించింది. దీన్ని వ్యతిరేకిస్తూ అమెరికా హెచ్చరికలు చేసినా.. సభ్యదేశాలు ముందుకే వెళ్లాయి. సాధారణంగా సదస్సు చివరలో ఈ తీర్మానానికి ఆమోదం తెలుపుతుండగా.. ఈసారి మాత్రం ప్రారంభ సమావేశంలోనే ఇందుకు ఆమోద ముద్ర పడింది. అయితే, అమెరికా ఈ సదస్సుల్లో పాల్గొన్నా, పాల్గొనకపోయినా జీ-20 మాత్రం కొనసాగుతుందని దక్షిణాఫ్రికా అంతర్జాతీయ వ్యవహారాలశాఖ మంత్రి రొనాల్డ్ లమోలా పేర్కొన్నారు.

చైతన్యరథం



## గంభీర్‌కు మద్దతుగా బీసీసీఐ

టీమిండియా వరుస ఓటములతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అతడిని తప్పించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ మాత్రం గంభీర్‌కు మద్దతుగా నిలిచింది. అతడిపై తమకు పూర్తి విశ్వాసం ఉందని వెల్లడించింది. ఆ విషయంలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పందిస్తూ.. సెలక్టర్లు, కోచింగ్ బృందం, హెడ్ కోచ్, ఆటగాళ్లపై బీసీసీఐకి పూర్తి నమ్మకముందన్నారు. వారికి మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. అందుకే వారు రాణి స్తున్నారు. కానీ, ఏదో ఒక మ్యాచ్ ఓడిపోతే చాలు.. వారి మీద సోషల్ మీడియా వేదికగా విమర్శలు వస్తున్నాయి. అలాంటి వాటిని మేం పెద్దగా పట్టించు కోవడం లేదు. ఇదే టీమిండియా జట్టుతో మనం ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచాం. ఆసియా కప్ లోనూ అద్భుత ప్రదర్శన చేశాం. అలాగే ఇంగ్లాండ్‌లో సిరీస్‌ను సమం చేశామని గుర్తుచేశారు.

ఇక, స్పిన్ పిచ్ వివాదంపై టీమ్ ఇండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ కూడా గంభీర్‌కు మద్దతుగా నిలిచాడు. పిచ్ విషయంలో.. క్యురేటర్లపై విమర్శలు రాకూడదనే గంభీర్ నింద తనపై వేసు కుని ఉంటాడు. ఇతర దేశాల జట్లు.. స్వదేశంలో వారికి అనుకూలమైన పిచ్‌ల మీదఆడతాయి. అలాగే టీమిండియా కూడా స్పిన్ పిచ్‌లకు ప్రాధాన్యం ఇస్తుంది. సాధారణంగా మ్యాచ్‌లు నాలుగు నుంచి నాలుగున్నర రోజుల వరకు సాగాలని మేం కోరు కుంటాం. మొదటి రెండు రోజులు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలిస్తే, తర్వాత పిచ్ నుంచి స్పిన్నర్లకు మద్దతు లభించేలా చూస్తామని సితాన్షు అన్నాడు.అలాగే టీమిండియా బ్యాటర్ల వైఫల్యం గురించి కూడా అతడు మాట్లాడాడు. అందరూ.. గంభీర్ మీదే విమర్శలు గుప్పిస్తున్నారు. బ్యాటర్లు ఏమి చేశారు? బ్యాటింగ్ కోచ్ ఇంకా ఏం చేయాల్సి ఉందో.. ఇలాంటి విషయాలను ఎవరూ ప్రస్తావించడం లేదు. బహుశా ఈ విషయంలో కొంతమందికి వారి వారి వ్యక్తిగత అజెండాలు ఉండొచ్చునని సితాన్షు అన్నాడు.

## పంత్‌కు ఆ సామర్థ్యం ఉంది..

కోల్‌కతా టెస్ట్‌లో బ్యాటింగ్ చేస్తూ టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయపడిన విషయం తెలిసిందే. మొదటి ఇన్నింగ్స్‌లో రిటైర్డ్ హర్ట్‌గా వెనుతిరిగిన అతడు, రెండో ఇన్నింగ్స్‌లోనూ బ్యాటింగ్ కు రాలేదు. ప్రస్తుతం గువాహటి వేదికగా జరుగుతున్న రెండో మ్యాచ్‌కు అతడు దూరమయ్యాడు. దీంతో వికెట్ కీపర్ రిషబ్ పంత్ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నాడు. టెస్టుల్లో టీమిండియాకు సారథిగా వ్యవహరించడం పంత్‌కు ఇదే తొలిసారి. ఈ విషయంలో ఆసీస్ మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్.. పంత్‌కు మద్దతుగా నిలిచాడు. సిరీస్ మధ్యలో కెప్టెన్‌గా వ్యవహరించడం అంత సులువు కాదన్నాడు. సిరీస్ మధ్యలో కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోవడం అంత తేలికైన విషయం కాదు. ముఖ్యంగా మొదటి టెస్ట్‌లో ఓటమి చవిచూశాక, కీలకమైన మ్యాచ్‌కు సారథ్య బాధ్యతలు నిర్వహించడం సవాలుతో కూడుకున్న పని. అయినా పంత్ తనకున్న అనుభవంతో ఈ పనిని సులువుగా చేయగలడు. ఆ సత్తా అతడిలో ఉందని నమ్ముతున్నానని రికీ పాంటింగ్ అన్నాడు. జట్టులోని ఇతర ఆటగాళ్లకంటే. వికెట్ కీపర్‌కు మ్యాచ్‌లో ఏం జరుగుతోందనే విషయంపై ఎక్కువ అవగాహన ఉంటుంది. అలాగే పంత్‌కు ఐపీఎల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను నడిపించిన అనుభవం కూడా ఉంది. కాబట్టి ప్రస్తుత పరిస్థితిని అతడు చక్కగా హ్యాండిల్ చేయగలడనుకుంటున్నానని పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. రికీ పాంటింగ్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కోచ్‌గా వ్యవహరించాడు. ఆ సమయంలో రిషబ్ పంత్ కెప్టెన్సీని అతడు దగ్గర్నుంచి చూశాడు. ఈ నేపథ్యంలోనే పంత్ కెప్టెన్సీ మీద పాంటింగ్ విశ్వాసం వ్యక్తం చేశాడు.

# రెండో టెస్ట్ తొలిరోజు సౌతాఫ్రికాదే పైచేయి

## - 6 వికెట్ల నష్టానికి 247 పరుగులు

గువాహటి వేదికగా భారత్‌తో శనివారం ప్రారంభమైన రెండోటెస్ట్‌లో తొలిరోజు సౌతాఫ్రికా పై చేయి సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సౌతాఫ్రికా మంచి స్కోరు దిశగా సాగుతోంది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి.. 247 పరుగులు చేసింది. ప్రస్తుతం ముత్తుసామి (25), కైల్ వెరినె (1) క్రీజులో ఉన్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో మార్క్రమ్ (38), రికెల్టన్ (35), ట్రిస్టన్ స్టబ్స్ (49) టెంబా బావుమా (41) రాణించారు. టోనీ డి జోర్జి 28 పరుగులు చేశాడు. ఇక టీమిండియా బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 3, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, సిరాజ్ తలో వికెట్ తీశారు.



శనివారం మ్యాచ్ ప్రారంభమైన కొద్ది సేపటికే బుమ్రా బౌలింగ్‌లో (6.2 ఓవర్ వద్ద) మార్క్రమ్‌కు లైఫ్‌లైన్ దక్కింది. మార్క్రమ్ పరుగుల ఖాతా తెరవకముందే అతడు ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న కేఎల్ రాహుల్ మిస్ చేశాడు. తర్వాత మార్క్రమ్, రికెల్టన్ జోడీ నిలకడగా ఆడింది. తొలి వికెట్‌కు 82 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. సరిగ్గా టీ విరామానికి ముందు బుమ్రా వేసిన అద్భుతమైన యార్కర్‌కు మార్క్రమ్ బౌల్డ్ అయ్యాడు. రెండో సెషన్ మొదలయ్యాక కుల్దీప్ వేసిన తొలి ఓవర్‌లోనే రికెల్టన్.. వికెట్‌కీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చాడు. అనంతరం స్టబ్స్, బవుమా నిలకడగా ఆడి రెండో సెషన్‌లో మరో వికెట్ పడకుండా చూసుకున్నారు.

దీంతో లంచ్ బ్రేక్ టైమ్‌కు సౌతాఫ్రికా జట్టు 156/2తో నిలిచింది. ఇక చివరి సెషన్‌లో సౌతాఫ్రికా నాలుగు వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. జడేజా బౌలింగ్‌లో కెప్టెన్ టెంబా బవుమా.. జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. తర్వాత స్వల్ప వ్యవధిలో స్టబ్స్, వియాన్ ముల్డర్ (13)ని కుల్దీప్ ఔట్ చేశాడు. మరికాసేపట్లో ఆట ముగుస్తుందనగా.. సిరాజ్ బౌలింగ్‌లో జోర్జి.. పంత్‌కు క్యాచ్ పెవిలియన్ చేరాడు. ఒక జట్టు ఇన్నింగ్స్‌లో టాప్-4 బ్యాటర్లు 35 కంటే ఎక్కువ పరుగులు చేసినా అందులో ఒక్కరూ కూడా అర్ధ సెంచరీ చేయకపోవడం టెస్టు క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి.

# యాషెస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం

## తొలి టెస్ట్‌లో ఇంగ్లాండ్‌పై ఘన విజయం - ట్రావిస్ హెడ్ రికార్డు సెంచరీ

స్వదేశంలో యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా భారీ విజయంతో ఆరంభించింది. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో 8 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసింది. ఇంగ్లీష్ జట్టు నిర్దేశించిన 205 పరుగుల లక్ష్యాన్ని కంగారూలు 28.2 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి ఛేదించారు. దీంతో మ్యాచ్ రెండు రోజుల్లోనే ముగిసింది. ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (123: 83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్సులు) టీ20 మ్యాచ్‌లో మాదిరిగా చెలరేగి ఆడాడు. మొదటి నుంచే దూకుడుగా ఆడిన హెడ్ 36 బంతుల్లో అర్ధ శతకం, 69 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే ట్రావిస్ హెడ్ ఓ ప్రపంచ రికార్డు సృష్టించాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాడిగా హెడ్ రికార్డుల్లోకెక్కాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు ఏ ఆటగాడూ నాలుగో ఇన్నింగ్స్‌లో 70 కంటే తక్కువ బంతుల్లో సెంచరీ చేయలేదు. 1902లో ఇంగ్లాండ్ బ్యాటర్ గిల్బర్ట్ జెస్సోప్.. ఆస్ట్రేలియాపై 76 బంతుల్లో సెంచరీ చేశాడు. ఆ 123 ఏళ్ల రికార్డును తాజా ఇన్నింగ్స్‌తో హెడ్ బ్రేక్ చేశాడు.

అంతేకాదు యాషెస్ సిరీస్‌లో వేగవంతమైన సెంచరీ చేసిన రెండో బ్యాటర్‌గా హెడ్ ఘనత సాధించాడు. ఆస్ట్రేలియా ఆటగాడు ఆడమ్ గిల్ క్రిస్ట్ 57 బంతుల్లోనే (2006 వాకా స్టేడియం) శతకం బాదేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో టెస్టుల్లో ఫాస్టెస్ట్ సెంచరీలో ఆసీస్‌కే చెందిన ఓపెనర్ డేవిడ్ వార్నర్ రికార్డును హెడ్ సమం చేశాడు. 2012లో వాకా స్టేడియంలోనే వార్నర్ 69 బంతుల్లోనే శతకం చేశాడు. కాగా ఈ మ్యాచ్ 847 బంతుల్లో ముగిసింది. యాషెస్ చరిత్రలో తక్కువ బంతుల్లో ముగిసిన మూడో మ్యాచ్ ఇది. 1888లో ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగిన మ్యాచ్ 788 బంతుల్లో అయిపోగా.. ఇంగ్లాండ్ విజేతగా నిలిచింది.



1888లోనే లార్డ్స్ టెస్టులో ఆస్ట్రేలియా గెలవగా ఆ మ్యాచ్ 792 బంతుల్లో ముగిసింది.

ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 172 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్ స్కోర్ 123/9తో రెండోరోజు ఆట ప్రారంభించిన ఆసీస్ 132 పరుగులు చేసి ఆలవుటయింది. 40 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించిన ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 164 పరుగులు చేసింది. 205 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 28.2 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది.

### మ్యాచ్ స్వరూపం మార్చిన హెడ్

205 పరుగుల లక్ష్య ఛేదనలో ఓపెనర్‌గా వచ్చిన హెడ్ ప్రారంభం నుంచే ఇంగ్లీష్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. తాను ఆడేది టెస్టు అనే విషయాన్ని మర్చిపోయి.. టీ20 తరహాలో చెలరేగి ఆడాడు. ట్రావిస్ హెడ్ కేవలం 36 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. తద్వారా యాషెస్ సిరీస్‌లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఐదో ప్లేయర్‌గా నిలిచాడు. హెడ్ కంటే ముందు జాన్ బ్రౌన్ (33 బంతుల్లో), గ్రాహమ్ యాలోప్ (35), డేవిడ్ వార్నర్ (35), కెవిన్ పీటర్సన్ (36) ఈ ఘనత సాధించారు.

### వందేళ్ల రికార్డ్ బ్రేక్

యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టు కేవలం రెండు రోజుల్లోనే ముగిసింది. పెర్త్ టెస్ట్ మొదటి రోజు అసాధారణ రీతిలో చరిత్ర సృష్టించింది. తొలి రోజైన శుక్రవారం బౌలర్ల ఆధిపత్యమే నడిచింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ 7 వికెట్లతో విజృంభించగా.. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కేవలం 6 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో టెస్ట్ క్రికెట్‌లో అరుదైన రికార్డు నమోదైంది. మొదటి రోజు ఆటలో ఏకంగా 19 వికెట్లు పడ్డాయి. దీంతో 100 ఏళ్ల రికార్డు బద్దలైంది. యాషెస్ సిరీస్ చరిత్రలో గత 100 ఏళ్లలో టెస్ట్ మ్యాచ్ తొలి రోజే 19 వికెట్లు పడటం ఇదే తొలిసారి. 2005లో యాషెస్ సిరీస్‌లో భాగంగా లార్డ్స్ లో జరిగిన టెస్టులో తొలి రోజే 17 వికెట్లు నేలకూలాయి. ఆస్ట్రేలియావి 10, ఇంగ్లాండ్‌వి 7 వికెట్లు పడ్డాయి. దాదాపు వందేళ్ల తర్వాత ఆ రికార్డు బ్రేక్ అయింది. అంతకుముందు 1909లో ఓల్డ్ ట్రాఫర్డ్ మైదానంలో మొదటి రోజున 18 వికెట్లు పడ్డాయి. ఇలాఉంటే పెర్త్‌లో ఒక టెస్ట్ మొదటి రోజు అత్యధిక వికెట్లు పడటం కూడా ఇదే తొలిసారి. గతంలో ఇదే వేదికగా 2024లో భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌లో 17 వికెట్లు పడ్డాయి.

## సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ.. బెంగాల్ జట్టులో షమీ

దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025-26కోసం బెంగాల్ క్రికెట్ అసోయేషిన్ ప్రకటించిన జట్టులో టీమిండియా పేసర్ మహమ్మద్ షమీకి చోటు దక్కింది. దీంతో షమీకి మరోసారి తన ఫిట్‌నెస్ నిరూపించుకునే అవకాశం లభించినట్లయింది. బెంగాల్ జట్టుకెప్టెన్‌గా అభిమన్యు ఈశ్వరన్ ఎంపికయ్యాడు. షమీతోపాటు టీమిండియా పేసర్ ఆకాష్ దీప్ కూడా బెంగాల్ జట్టులో ఉన్నాడు.ఈజట్టులో వికెట్ కీపర్‌గా అభిషేక్ పోరెల్ స్థానం సంపాదించుకున్నాడు. ఇక ఈ టోర్నీ గ్రూప్-సిలో ఉన్న బెంగాల్ జట్టు.. నవంబర్ 26న హైదరాబాద్‌లో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ గ్రూపులో బెంగాల్‌తో పాటు పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, సర్వీసెస్, పుదుచ్చేరి, హర్యానా జట్లు ఉన్నా యి. కాగా మహ్మద్ షమీ గత కొంత కాలంగా జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్నాడు. షమీ భారత్ తరఫున చివరగా ఈ ఏడాది మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. అప్పటి నుంచి అతడి జాతీయ జట్టులో స్థానం దొరకలేదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నప్పటికి షమీని మాత్రం సెలక్టర్లు పరిగణలోకి తీసుకోవడం లేదు. రంజీ ట్రోఫీ 2025-26 సీజన్ మొదటి దశలో పూర్తిస్థాయిలో పాల్గొన్న షమీ ఏకంగా 20 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాత్రం ఫిట్నెస్ సమస్యల కారణంగానే షమీని జట్టులోకి తీసుకోవడం లేదని చెబుతున్నాడు. కానీ షమీ మాత్రం తాను ఫిట్‌గా ఉన్నప్పటికీ కావాలనే ఎంపిక చేయడం లేదని పరోక్షంగా సెల్టర్ల తీరును తప్పుబట్టాడు.